ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








ఆదివారం 26 జూలై 2026 | సంపుటి: 28 సంచిక: 111 | Sunday 26 July 2026 | Vol.No 28 Issue No .111 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి

- ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్
- ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం
- ప్రారంభించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జులై 25 :రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర

మిగతా 2లో..

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్






హైదరాబాద్,జూలై25 : చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో

మిగతా 2లో..

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

- మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూలై25 :దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు.

మిగతా 2లో..

## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

- మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి,
- 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా,
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,జులై 25 దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన

మిగతా 2లో..

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

- కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం



న్యూఢిల్లీ,జూలై25 : నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా

మిగతా 2లో..

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

- కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్,జులై 25 :కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం

మిగతా 2లో..

## జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సిజెపి ప్రతిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

న్యూఢిల్లీ,జులై 25 : జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని

మిగతా 2లో..



## ధర్మేంద్ర ప్రధాన్ శాఖ మారొచ్చు

కేంద్రం పరిశీలిస్తోందన్న రాహుల్



న్యూఢిల్లీ,జూలై25 :విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మరో శాఖకు మార్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్న వార్తలు ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కేంద్రం ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించబోదన్న వార్తల నడుమ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సహా మూడు డిమాండ్స్‌ను విద్యార్థులు ప్రభుత్వం ముందు పెట్టారని అన్నారు. వీటి విషయంలో వారు రాజీపడబోరని అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో..

## నేటితరం యువత ఆలోచనాపరులు

- వారిని అర్థం చేసుకుని ప్రేమగా చర్చించాలి
- ఆదేశాలతో కాదు..అర్థవంతమైన చర్చలతో సాగాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూలై25 : నేటితరం యువత ఆలోచనాపరులని, వారిని అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నేటి యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి తరం మార్గదర్శకత్వం లేనిదో లేదా దారి తప్పినదో కాదని స్పష్టం చేశారు. వారిని అర్థం చేసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం కాకుండా

మిగతా 2లో..

## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పడూ గొప్పదే

- ధర్మేంద్ర రాజీనామాపై కెటిఆర్ పోస్ట్



హైదరాబాద్,జులై 25 :యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజేపీ కాంక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ

మిగతా 2లో..

## నా దీక్షనే అనుమానిస్తారా...?

- కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా
- విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



న్యూఢిల్లీ,జూలై25 :దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత

మిగతా 2లో..

## రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

- వేదవతిని త్వరగా పూర్తి చేసి లిఫ్ట్ చేస్తాం
- జొన్నగిరిని స్వర్ణగిరిగా మారుస్తాం
- రాయలసీమ స్టీల్స్‌తో యువతకు ఉపాధి కల్పిస్తా
- కర్నూలు పర్యటనలో సిఎం చంద్రబాబు హామీ



కర్నూలు ,జులై 25 : కర్నూలు జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీ-నీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధ పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఫరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఫరాలో ఆలూరు 18 శాతం వెనుకబడి ఉందని సభలో ప్రజలు

మిగతా 2లో..

## సామాన్యుడిలా ప్రజల మధ్యే ఉంటా

- సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నాం
- వంటగదిని ఫార్మసీగా, ఆహారాన్ని ఔషధంగా మార్చుకుందాం
- ఆస్పరిలో సంజీవిని పథకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్టు సీజేపీ ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం సీజేపీ నేతలను చర్చలకు కూడా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పది. జెన్ జి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహానగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారని తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై భావోద్వేగంతో ప్రసంగించారు. 'పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు? ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?' అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. ఢిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమనకాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. ఢిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకులపై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి, వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఫరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు. 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ శాఖ మారొచ్చు

'అసమర్థ, అవినీతి మరక అంటిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నది మొదటి డిమాండ్. అయితే, ఆయన శాఖ మార్చే అంశం ప్రధాని కేబినెట్‌లో చర్చకు వచ్చినట్టు టాక్ వినిపిస్తోంది. భారతీయ విద్యార్థులు దీన్ని అస్సలు ఆమోదించరు. దీన్ని ఎవ్వరూ ఒకప్పుకోరు' అని రాహుల్ గాంధీ చెప్పారు. ధ్వంసమైన విద్యార్థుల భవిష్యత్తు, అవినీతికి ఆయన సంకేతంగా నిలిచారని వ్యాఖ్యానించారు. ఆయనను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. సోమవారం నాటి విద్యార్థుల ర్యాలీలో పోలీసులు పె÷-లలెట్ గన్స్, లాఠీ చార్జ్‌కు దిగడాన్ని కూడా రాహుల్ గాంధీ ఖండించారు. ఈ చర్యలకు దిగిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత దేశ విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని మరోసారి డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ఒక గతమని, భవిష్యత్తు కోసం ఆయన పోరాడజాలరని వ్యాఖ్యానించారు.

## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్దిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు

చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### - ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్

క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ను యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ప్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు. క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అర్హుల సంఖ్య అందుబాటులో ఉన్న ప్లాట్ల కంటే ఎక్కువగా ఉంటే లాటరీ విధానంలో కేటాయింపులు చేపడతారని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌లో ప్లాట్ ధర రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండగా, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని స్పష్టం చేశారు. మిగిలిన మొత్తంలో లబ్దిదారుడు తన వాటాగా రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం దిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్

లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. దిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న

విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

## నా దీక్షనే అనుమానిస్తారా...?

కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ ÷ఔసనీబిబబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన

నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు..? ఏం ఒప్పందం జరిగింది..? అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా..? ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా..? దిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందుకే కేంద్రంతో చర్చల

సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందుకే ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్‌చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి కూడా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి దిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

## నేటితరం యువత ఆలోచనాపరులు

అర్థవంతమైన చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల నిరసనలతో వాతావరణం అత్యంత వేడెక్కిన తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'విశ్వ మాంగల్య సభ' కార్యక్రమంలో మాట్లాడిన మోహన్ భగవత్ తరాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని ప్రస్తావించారు. 'మేము యువకులుగా ఉన్నప్పుడు విధేయత చూపించే వాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. నేటి తరం ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉంది. కాబట్టి మనం వారికి ప్రతి విషయాన్ని కారణాలతో సహా వివరించాల్సి ఉంటుంది. వారిపై ఎనలేని ప్రేమను చూపిస్తూ, వారితో సమయం గడపాలి. కుటుంబాల్లో సంభాషణలు తగ్గిపోతుండటం ఆందోళనకరం. యువత నమ్మకాన్ని గెలవాలంటే హుకుం జారీ చేయడం కాదు, వారితో మాట్లాడాలి. వారికి ఓ ఆత్మీయ భావన కలిగించాలి. ఆదేశాలు జారీ చేయడం కాకుండా చర్చలు జరిపి, ఒక ఏకాభిప్రాయానికి రావడం ముఖ్యం అని భగవత్ పిలుపునిచ్చారు.

జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనల గురించి భగవత్ ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన చేయకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇతర రాష్ట్రాలకు కూడా పాకిన ఈ సీజేపీ నిరసనలపై ఆయన ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ముఖ్యంగా జూలై 20న పార్లమెంట్ సమీపంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలు ప్రజా ఆగ్రహాన్ని మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మోహన్ భగవత్ గారు, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా మీరు పాటిస్తున్న మౌనం మీ ఉపన్యాసాల కంటే చాలా శక్తివంతంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత

ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

### విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గ్దదె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ

పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల

నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు. విద్యార్థుల డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రస్తుత ప్రభుత్వాలతో పాటు భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలకు కూడా ఒక కనువిప్పుగా మారాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఫోన్లకే పరిమితం కావడం సరికాదన్నారు. ÷ూష్ట్రంలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందంటూ సీఎం మండిపడ్డారు. బాబాయిని గొడ్డలితో చంపి, ఆ నిందను తనపై వేసేందుకు ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఎవరు గొడ్డలి ఎత్తినా ఆ చేయి లేకుండా పోతుందని హెచ్చరించారు. తాము అందించే 'సూపర్ సిక్స్' పథకాలతో అభివృద్ధి, సంక్షేమం సమతులంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

### - సామాన్యుడిలా ప్రజల మధ్యే ఉంటా

తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించిన సీఎం.. వంటగదిని ఫార్మసీగా, ఆహారాన్ని ఔషధంగా మార్చుకుంటే ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం ఉండదని హితవు

పలికారు. సాంకేతికతను జోడిస్తూ 'ఏఐ డాక్టర్' సేవలను అందుబాటులోకి తెచ్చి, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొ÷ల్‌ను డిజిటలైజ్ చేస్తామని వెల్లడించారు. అలాగే భూ హక్కులకు భద్రత కల్పించేందుకు 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. కరవు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆలోచించి పంటలు వేయాలని విజ్ఞప్తి చేస్తూనే, ఆలూరు ప్రాంతంలో తాగునీరు, రోడ్ల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రాయలసీమ సస్యశ్యామలానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించిన చంద్రబాబు, వేదవతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని తరలిస్తామని హామీ ఇచ్చారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును, 2028 నాటికి రాయలసీమ స్టీల్ ఫ్యాక్టరీని పూర్తి చేస్తామని స్పష్టమైన గడువు విధించారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధీ జరగలేదని విమర్శిస్తూ, శాంతిభద్రత లకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

# సంపాదకీయం

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు ?

విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు-నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది.

పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది.

# డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### ఉదయం 9 గంటలకే అటెండెన్స్ పడాల్సిందే
### ఓపీలో సీనియర్ ప్రొఫెసర్లు ఉండటం మస్ట్
### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జూలై 25:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇకపై వైద్యులు, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులకు ఆలస్యంగా వచ్చినా, డ్యూటీలో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 9 నుంచి 4 గంటల దాకా అందుబాటులో ఉండాల్సిందేఆసుపత్రి సిబ్బంది పనివేళలపై జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని, 100 శాతం బయోమెట్రిక్ హాజరు ఉండాలని స్పష్టం చేశారు. ఉదయం ఇన్ టైంలో పంచ్ చేయకపోయినా, సాయంత్రం ముందే వెళ్లిపోయినా అడ్మినిస్ట్రేటివ్ చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, ఐడీ కార్డులు ధరించాలని ఆదేశించారు. ఓపీలో సీనియర్లు డాక్టర్లు ఉండాలిఓపీ విభాగాల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు క్లినికల్ అవర్స్ లో విధిగా ఉండాలని సూచించారు. జూనియర్ డాక్టర్లపైనే భారం వేయకుండా సీనియర్లు నేరుగా రోగులను పరీక్షించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై స్పెషల్ ఫోకస్ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మెడికల్ వార్డులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ వివరాలను అప్‌డేట్ చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సీఎస్ఆర్ నిధులతో కొత్త ఎక్విప్‌మెంట్ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక శస్త్రచికిత్సల కోసం లాపరోస్కోపిక్ సెట్స్, అడ్వాన్స్ లాపరోస్కోపీ టవర్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు లేదా కలెక్టరేట్ గ్రాంట్ల ద్వారా సమకూర్చుకోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆర్ఎంఓ జనార్ధన్, అనిత, ఉపేందర్, యశ్వంత్, గీత, సంధ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే డా,, సుధా



బద్వేలు, జూలై 24 (విజన్ ఆంధ్ర) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శనివారం తన కార్యాలయంలో గోపవరం మండలం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు అధిష్టానం బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి కార్యకర్తల పైన అక్రమ కేసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె అన్నారు కూటమి ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఏమాత్రం అభివృద్ధి సంక్షేమం జరగలేదని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు వైసిపి పథకాలకు పెట్టిన పేర్లను మారుస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు రైతులకు పూర్తిగా వెన్నుపోటు పొడవడం జరిగిందని ఇంతవరకు ఒక్క ఇన్పుట్ సబ్సిడీ కూడా ఇచ్చిన దాఖలాలు లేవని రైతులకు యూరియా ఎరువులు దొరకక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అదేవిధంగా అన్ని రకాల ధరలను పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారని ఆమె కూటమి ప్రభుత్వంపై పిలుచుకుపడ్డారు సర్ ప్రక్రియ పూర్తయినందున అందరూ పూర్తిస్థాయి ఓటర్ల జాబితా తీసుకొని ఇంకా ఎవరైనా మిస్ అయి ఉంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేయించాలని తెలిపారు వైసీపీ కార్యకర్తలకు నాయకులకు ఇలాంటి సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం,

### ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతతో పాటు ఉన్నత మార్కులు సాధించాలి,
### చిన్నారుల పోషకాహారం, బోధన నాణ్యతపై ఆరా,
### తెలకపల్లిలో అంగన్వాడీ, జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ,
### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి ( విజన్ ఆంధ్ర) జులై 25నియోజకవర్గం పరిధిలోని తెలకపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యా, సంక్షేమ సంస్థల్లో అందుతున్న సేవలు, చిన్నారులు మరియు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, బోధన ప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధితఉపాధ్యాయులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కేంద్రం పరిశుభ్రత, రోజువారీ నిర్వహణ, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార మెనూను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడారు. వారి పేర్లు అడిగి తెలుసుకోవడంతో పాటు ఆంగ్ల అక్షరాలు (ఏబీసీడీలు), బొమ్మలు, ఆట వస్తువులు గుర్తించగలుగుతున్నారా అని స్వయంగా పరీక్షించారు. ఆటల ద్వారా బోధన, చిత్రాలు, బొమ్మలు, విద్యా సామగ్రి వినియోగం ద్వారా పిల్లల్లో నేర్చుకునే ఆసక్తి పెంపొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాల్యంలోనే మానసిక, మేధో వికాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదా లేదా అనే అంశంపై అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల నాణ్యత, వంట విధానం, కూరగాయల వినియోగం, గుడ్లు, పాలు వంటి పోషకాహార అంశాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు, చిన్నారుల ఆరోగ్య రికార్డులను పరిశీలించిన కలెక్టర్ వారి వయస్సుకు అనుగుణంగా బరువు, ఎత్తు, శారీరక ఎదుగుదల నమోదవుతున్న తీరును తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే వైద్యశాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపం తలెత్తకుండా ప్రతి చిన్నారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. నాణ్యమైన, సమతుల్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు తల్లిదండ్రులకు కూడా పోషకాహారం ప్రాధాన్యతపై నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థుల హాజరు తదితర అంశాలను కూడా పరిశీలించారు. పదో తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, రోజువారీ బోధన, పరీక్షల సన్నద్ధత, ఉపాధ్యాయుల బోధనా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన సౌకర్యాల గురించి విద్యార్థుల నుంచే వివరాలు సేకరించారు. విద్యార్థులు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సబ్జెక్టుల వారీగా రోజువారీబోధనఎలాకొనసాగుతోందనేవిషయంపైఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్ ప్రతి పాఠాన్ని ప్రణాళికాబద్ధంగా బోధించాలని సూచించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్నిఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక కార్యాచరణరూపొందించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు మంచి ఫలితాలు తీసుకురావాలంటే క్రమశిక్షణతో కూడిన బోధన, నిరంతర పునశ్చరణ, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతతో పాటు ఉన్నత మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులను ఆగస్టు 10వ తేదీలోపు పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థికి అందాయా లేదా అని స్వయంగా విద్యార్థులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పుస్తకాలు లేదా ఇతర నోట్ పుస్తకాలు అందని విద్యార్థులు ఎవరూ ఉండకూడదని, అవసరమైన వెంటనే అందేలాప్రధానోపాధ్యాయుడిని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, ఉత్తమ బోధన, మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం వంటి అన్ని అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలతో ముందుకు నడిపించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాలల వరకు ప్రతి స్థాయిలో నాణ్యమైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి చిన్నారికి, ప్రతి విద్యార్థికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు కోహెన్స్ సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట సిటీ, జూలై 25:(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలలకు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి కూడా ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ విద్యా సంవత్సరంలో ఒక్క ఈ పాఠశాలలోనే 120 మంది కొత్త విద్యార్థులు చేరగా, జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బయట ఆహారం తినకుండా ఇంటి భోజనం లేదా పాఠశాలలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువులోనూ రాణించగలరని అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నిధుల నుంచి జడ్పీ బాలుర పాఠశాల అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కుడ కుడ జడ్పీ హైస్కూల్, చివ్వేంల సోషల్ వెల్ఫేర్ పాఠశాల, పెన్పహాడ్ జెడ్పిహెచ్ఎస్, ఆత్మకూరు ఎస్ జెడ్పిహెచ్ఎస్, యండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ తదితర పాఠశాలలకు 50 లక్షల వ్యాయంతో కంప్యూటర్ ల్యాబ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ,ఎంఈవో శేషగాని శ్రీనివాస్, కోహెన్స్ యూనిట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ కోతలు: రైతులకు ఉరి బాధలు

### రోడ్డుపై బైఠాయించిన రైతులు
### రైతులకు వ్యవసాయ విద్యుత్ కోతలు తీర్చాలి
### జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి

కేటి దొడ్డి జూలై 25 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కేంద్రంలో మైలగడ్డ స్టేజ్ దగ్గర వ్యవసాయ విద్యుత్ కోతులకు నిరసనగా రోడ్డు పై మండల రైతులు ధర్నా కార్యక్రమం చేపట్టారు.. ఈ ధర్నా కార్యక్రమంకు బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ,బిజెపి నాయకులు పార్టీ మద్దతు తెలుపుతూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూగద్వాల నియోజకవర్గంలో రైతులు ప్రస్తుతం తీవ్రమైన విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ బోర్లకు సరిపడా నాణ్యమైన విద్యుత్ అందకపోవడం వల్ల పంటలకు సకాలంలో నీరు అందడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు విద్యుత్ సరఫరా జరగకపోవడం, తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో మార్చకపోవడం వంటి కారణాలతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ అందక రైతులు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వారి ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. మరోవైపు, విద్యుత్ సరఫరాలో లోపాల కారణంగా మోటార్లు దెబ్బతిని రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటలు ప్రకటించిన సమయం మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. తక్కువ వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను అత్యవసరంగా మార్చాలని, విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను నివారించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ విద్యుత్ అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిఈ. రవి ప్రసాద్ హామీ తో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి,ఉప సర్పంచ్ బీమ్ రెడ్డి,బిజెవైఎం నాయకులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాదారులే లక్ష్యంగా దొంగతనాలు.. అంతరాష్ట్ర ముఠా ప్రధాన నిందితుడి అరెస్ట్: ఎస్పీ అఖిల్ మహాజన్




ఆదిలాబాద్, జూలై 25 (విజన్ ఆంధ్ర): బ్యాంకుల వద్ద నగదు విత్‌డ్రా చేసే వారిని రెక్కి నిర్వహించి, వాహనాల డిక్కీలు, కార్ల అద్దాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా గుట్టును ఆదిలాబాద్ జిల్లా పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు చెందిన ప్రధాన నిందితుడు కర్ణాటకకు చెందిన శంకర్ అలియాస్ శంకరప్పను అరెస్ట్ చేసి, ఆయన వద్ద నుండి రూ. 1,80,000 నగదు మరియు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ ముఠాపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటివరకు దాదాపు 22 కేసులు నమోదయ్యాయి. గత నెల ఆదిలాబాద్ పట్టణంలోని ఐడీబీఐ బ్యాంక్ వద్ద నగదు డ్రా చేసిన బాధితుడిని వెంబడించిన నిందితులు, నేతాజీ చౌక్ వద్ద ఆయన పార్క్ చేసిన ఆక్టివా స్కూటీ డిక్కీని పగులగొట్టి రూ. 3 లక్షల నగదును అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మిగతా నలుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా బ్యాంకుల వద్ద నగదు తీసుకునేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్-100కి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

## అక్రమ స్పా సెంటర్ పై పోలీసుల మెరుపు దాడి

ఎల్బీనగర్, జూలై 25 (విజన్ ఆంధ్ర): జనావాసాల సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న స్పా సెంటర్లపై వనస్థలిపురం పోలీసులు దాడులు నిర్వహించి, కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే... వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓంకార్ నగర్ లో "రిలైట్ వెల్ బ్యూటీ అండ్ స్పా" లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు శుక్రవారం ఎస్సై గిరీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి వెళ్లి దాడి నిర్వహించారు. ఈ మేరకు స్పా మేనేజర్ తోపాటు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా ఒక మహిళా థెరపిస్ట్ క్రాస్ మసాజ్ చేస్తున్నట్లు గుర్తించారు. అనుమతులు లేకుండా స్పా సెంటర్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో స్పా మేనేజర్ సాయి సంతోష్, యజమాని బండావత్ శివదుర్గను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి పాఠశాలకు 'పోలీస్ అక్క'

## విద్యార్థులతో మమేకమై భరోసా కల్పించాలి

### ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం బ్యూరో, జూలై 26(విజన్ ఆంధ్ర) మహిళలు, బాలికల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో జిల్లాలో అమలు చేయనున్న "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం అమలుకు సంబంధించి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహిళా పోలీసులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా కానిస్టేబుళ్లు "పోలీస్ అక్క"లుగా పాఠశాలలు, కళాశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, నిర్భయంగా పోలీసులను ఆశ్రయించేలా విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. మహిళల భద్రత, బాలల హక్కులు, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ర్యాగింగ్, బుల్లీయింగ్, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి కీలక అంశాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు విద్యార్థుల సమస్యలను సకాలంలో గుర్తించి తగిన చర్యలు తీసుకునేలా




వ్యవహరించాలని సూచించారు. అలాగే, నేరాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్, స్థానిక ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు చేపట్టేలా సమన్వయంతో పనిచేయాలని మహిళా పోలీసులకు ఎస్పీ ఆదేశించారు. విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతమైతే మహిళలు, బాలికలకు మరింత భద్రతా భరోసా లభిస్తుందని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, షీ టీమ్ ఎస్‌హెచ్‌ఓ రమాదేవి, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ సాధ్యం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర రావు



ఆదిలాబాద్, జూలై 25 (విజన్ ఆంధ్ర): ప్రజల్లో చట్టాలపై సమగ్ర అవగాహన పెంపొందినప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థవంతంగా వినియోగించుకోగలరని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డీఎల్ఎస్ఏ ఛైర్మన్ కె. ప్రభాకర రావు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్' అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆయన ప్రారంభించారు. న్యాయ అవగాహనను గ్రామస్థాయి వరకు విస్తరించి ఆదిలాబాద్‌ను వివాదరహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, పిల్లలు డీఎల్ఎస్ఏ అందించే ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. పాఠశాలల్లో బాలల భద్రత, పోక్సో చట్టం, సైబర్ రక్షణ, మంచి-చెడు స్పర్శపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పించేందుకు ఏడాది పొడవునా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. అలాగే అదనపు ఎస్పీ మౌనిక మాట్లాడుతూ, పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా జూన్ నుంచి ఇప్పటివరకు 43 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 23 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు తెలిపారు. పిల్లల రక్షణలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

# సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25,(విజన్ ఆంధ్ర)సమగ్ర గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయం నుండి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలలో భాగంగా గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జల శ్రీ పథకం ద్వారా గ్రామాలలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊటకుంటల పనులు చేపట్టాలని, వి.బి.జి.




రాంజీ పథకం ద్వారా ఈ సంవత్సరం 12 కోట్ల పని దినాలు చేపట్టవలసి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వలన కరువు ఎదుర్కోవడానికి ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో కూలీలకు 4 కోట్ల 50 లక్షల పని దినాలు కల్పించాలని, పెద్ద ఎత్తున గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి పనులకు వచ్చే విధంగా గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. వి.బి.జి. రామ్ జి పథకం ద్వారా 318 రకాల పనులు చేపట్టవచ్చని, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, గ్రామ సమాఖ్య భవనాలు, గోదాముల నిర్మాణాలు, క్యాటిల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టి కూలీలకు పని కల్పించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేర మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జల శ్రీ పథకం ద్వారా గ్రామాలలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని, గ్రామీణ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. వి.బి.జి. రామ్ జి పథకం కింద అర్హులైన కూలీలకు 125 రోజుల పనులు కల్పించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యసాధనకు అనుగుణంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారాలకు వాస్తవాలు చెంపపెట్టు

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత ఐక్య పోరాట ఫలితం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి

నారాయణపేట, జూలై 25 (విజన్ ఆంధ్ర) అధికారం ఎంత బలంగా ఉన్నా, చైతన్యవంతమైన యువత సంకల్పం ముందు తలవంచక తప్పదని జెన్ జీ ఉద్యమం మరోసారి నిరూపించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో చెప్పిన 'దేశం కోసం అవసరం వచ్చినప్పుడు ఇండియా రియాక్ట్ అవుతుంది' అనే మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు దేశ యువత అదే విషయాన్ని చేతల్లో చూపించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించక తప్పలేదని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత పోరాట స్ఫూర్తికి దక్కిన విజయంగా ఆయన అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత కోసం దేశవ్యాప్తంగా చేసిన ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని బాధ్యత వహించేలా చేసిందన్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలకు దిగినా, యువత ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను కొనసాగించిందన్నారు. ఏ అహంకార ప్రభుత్వమైనా ప్రజల ముందు తలవంచాల్సిందేనని పేర్కొన్నారు. సమస్య ప్రారంభమైనప్పుడే ప్రభుత్వం



బాధ్యతాయుతంగా స్పందించి ఉంటే ఇంతదాకా వచ్చేది కాదన్నారు. విద్యార్థుల ఆవేదనను నిర్లక్ష్యం చేయడమే కాకుండా బిజెపి వాట్సప్ యూనివర్సిటీ తమ ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందన్నారు. ధర్మేంద్ర రాజీనామా బీజేపీ వాట్సప్ యూనివర్సిటీకి చెంప పెట్టు కొట్టిందన్నారు. ఇకపై దేశంలో ఏ విద్యార్థి కూడా పరీక్షల అవకతవకల వల్ల నష్టపోకుండా కఠినమైన, పారదర్శకమైన పరీక్షల విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఒక మంత్రి రాజీనామాతో ఈ అంశం ముగిసిపోదని, విద్యార్థుల్లో విద్యా వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసం నెలకొనే వరకు సంస్కరణలు కొనసాగాలని స్పష్టం చేశారు. దేశ యువత సాధించిన ఈ విజయం భవిష్యత్తులో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు.

## ముగిసిన మండల స్థాయి రెండవ దశ వృత్యంతర శిక్షణ




నారాయణపేట, జూలై 25 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలో నాణ్యతను విద్యార్థుల్లో ప్రమాణాలను పెంచుట కొరకు ఉద్దేశించిన మూడు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం నారాయణపేట మండలం కేజీబీవీ పాఠశాల తో పాటు జాజాపూర్ లో జరిగిన శిక్షణ శనివారం ముగిసింది. తెలుగు, ఆంగ్లము గణిత విషయాలలో తరగతి గదిలో బోధనను మెరుగుపరుచుకొనుటకు, అలాగే చదువులో వెనకబడిన విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచుట కొరకు మండల స్థాయి ప్రత్యేక వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఐని ఉపయోగించి ఏ ఎక్స్ ఎల్ కార్యక్రమం అమలు గురించి, చదువులో వెనకబడిన విద్యార్థులను మెరుగుపరచుటకు ప్రతిరోజు ఒక గంట రెమిడీయేషన్ పీరియడ్ నిర్వహించడం గురించి, ప్రాథమిక దశలో మౌలిక భాష ,గణిత సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కోర్స్ డైరెక్టర్ బాలాజీ పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని, బోధనలో నాణ్యతను పెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో లో జాజాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు భాను ప్రకాష్ ను జిల్లా రిసోర్స్ పర్సన్ లు భీమప్ప , శ్రీ విశ్వనాథ్ రెడ్డి , మండల రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ, రఘువీర్,, బాలకృష్ణ సాయిలు,ఐశ్వర్య,చిన్న నరసింహులు , లాలప్ప,శంకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కల పంపిణీ



దహేగం, జూలై 25 (విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగం మండలంలోని కొత్మీర్ గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీ నుంచి ప్రతి ఇంటికీ ఆరు మొక్కలను పంపిణీ చేశారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమకు అందించిన మొక్కలను ఇంటి పరిసరాల్లో లేదా అనువైన ప్రదేశాల్లో నాటాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని తమ బాధ్యతగా భావించాలని అన్నారు. హరితహారం ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెరిగి వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని, భూగర్భ జలాల పెరుగుదలకు కూడా మొక్కలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ మొక్కల సంరక్షణలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుష్పలత, ఉపసర్పంచ్ సదాశివ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలను పంపిణీ చేసి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలను పెంచాలని అధికారులు సూచించారు. హరితహారం కార్యక్రమానికి గ్రామస్తులు మంచి స్పందన తెలిపి మొక్కలను స్వీకరించారు.

## కాగజ్ నగర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మౌలిక సదుపాయాల కొరత వెంటనే తీర్చాలి సిపిఐ (ఎం) జిల్లా కమిటీ డిమాండ్

కాగజ్‌నగర్, జూలై 25: (విజన్ ఆంధ్ర) కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోభారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై విస్తృత సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులు, వారి బంధువులు, వైద్య సిబ్బంది, సూపరింటెండెంట్‌తో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సర్వేలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి కుషణ్ రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, ఆనంద్ కుమార్, రాజేందర్, పీ. రాజేష్, మిట్టపెల్లి సుదర్శన్, గోమాస సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాగజ్‌నగర్ ఆసుపత్రిని 2002లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీఎచ్‌సీ) నుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా, అనంతరం 2004లో 30 పడకల ఆసుపత్రి నుంచి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ, దానికి అనుగుణంగా వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాలు పెంచలేదని అన్నారు. ఆసుపత్రిలో ఉండాల్సిన 20 మంది వైద్యుల స్థానంలో కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడంతో ఆపరేషన్ థియేటర్ పనిచేయడం లేదు. ఫలితంగా శస్త్రచికిత్సలు నిలిచిపోయి, సాధారణ వైద్య సేవలకు మాత్రమే పరిమితమవుతోంది. అలాగే స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సాంకేతిక సిబ్బంది తీవ్ర కొరత ఉందన్నారు. రోగులకు సరిపడా మంచినీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేవని గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంతమంది సిబ్బందిని నియమించినప్పటికీ, అది సరిపడడం లేదన్నారు. రెండేళ్ల క్రితం ఏరియా ఆసుపత్రిగా ప్రకటించినా, ఇప్పటికీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయిలోనే



సేవలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కొత్త భవనాల నిర్మాణం కూడా చాలా కాలంగా పెండింగ్‌లో ఉందన్నారు. రోజూ పెద్ద సంఖ్యలో ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్లు వస్తున్నప్పటికీ, వైద్య సిబ్బంది కొరత కారణంగా అత్యవసర చికిత్స అవసరమైన రోగులను జిల్లా కేంద్రం లేదా హైదరాబాద్‌కు తరలించాల్సి వస్తోందని, దీనివల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఉన్న కుమురం భీమ్ జిల్లాలోని ఏకైక ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిపై కూడా అధిక పనిభారం పడుతోందన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న వైద్యులు, స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంతో పాటు, ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు

## గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

### ప్రైవేట్ ఆసుపత్రులను అకస్మికంగ తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యకిరణ్మై

గద్వాల జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యకిరణ్మై ప్రైవేట్ ఆసుపత్రులను అకస్మికంగ తనిఖీ చేశారు. అనంతరం సిఈఏ, పిసికిన డిటి. నిబంధనల అమలుపై క్షుణ్ణంగ పరిశీలనచేసి చట్టంలోని నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగ పాటించాలని అన్నారు. ఆడ శిశువు రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాల వైద్యులు, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ సందర్భంగ అన్ని రికార్డులను, అగ్నిమాపక భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగ, సిజేరియన్ (సి- సెక్షన్) ప్రసవాల శాతాన్ని తగ్గించేల చర్యలు తీసుకోవాలని గైనకాలజిస్టులకు సూచించారు. అలాగే, మార్గదర్శకాల ప్రకారం ఎఫ్- ఫార్మ్ ను క్రమం తప్పకుండ సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసూన రాణి,ఎస్ఓ. -తిరుమల్ రెడ్డి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకోవాలి



నరార్యాపేట జూలై 25:(విజన్ ఆంధ్ర)పేద విద్యార్థులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు సయ్యద్ కమ్రుద్దీన్ అన్నారు. శనివారం అపూర్వ బదురుల పాఠశాలలో జిల్లా కేంద్రానికి చెందిన కాకతీయ హై స్కూల్ పదవ తరగతి మిత్ర మండలి ఆధ్వర్యంలో తన కుమారుడు సయ్యద్ కైఫోద్దిన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసి మాట్లాడారు. తన కుమారుడు విద్యార్థి దశలో మృతిచెందినందున ఆయన జ్ఞాపకార్థం పుట్టినరోజు, వర్ధంతి కార్యక్రమాలను మానసిక వికలాంగుల విద్యార్థుల నడుమ చేసుకొని తన కుమారుడు లేని లోటును ఇలాంటి విద్యార్థులలో చూసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండమల్ల వెంకన్న, అంజద్, అబ్దుల్ రజాక్, సైపోద్దిన్, గౌతమ్ ,సిద్ధిక్ ,నజీర్, మహిబూబ్ ,యాసిన్ , నాయబ్, కాకతీయ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నా

# ప్రభుత్వ ఆసుపత్రి నుంచి రిమాండ్ ఖైదీ పరార్!



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ప్రతినిధ జులై 2 సిద్దిపేట జిల్లా:జులై 25సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భద్రత లోపం స్పష్టం గా కనిపిస్తుంది, శని వారం వైద్య పరీక్షల నిమిత్తం జైల్లో నుంచి ఏడుగురు ఖైదీలను పోలీసులు ఆసుపత్రి కి తీసుకుని వచ్చా రు. ఈ నేపథ్యంలోనే గతంలో బైక్ దొంగతనాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సాయికుమార్, అనే ఖైదీ పోలీసుల కు కండ్లు కప్పి తప్పించుకొని పారిపోయాడు, పోలీస్ వాన్ ఎమర్జెన్సీ డోర్ నుంచి పోలీసుల కండ్లు కప్పి ఖైదీ పరారైనట్లు తెలుస్తుంది,ఖైదీ సాయికమార్, పలు బైకు దొంగతనం కేసు ల్లో శిక్ష అనుభవిస్తు న్నాడని పోలీసులు తెలిపారు.పరారైన ఖైదీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు రౌండ్ టేబుల్ సమావేశం

## పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం: బీఆర్ఎస్ నేతలు ధర్మేంద్ర ప్రధాన్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరిక




కొత్తగూడెం బ్యూరో, జూలై 26(విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం విద్యానగర్‌లోని కమ్మవారి కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, మేధావులు సమావేశంలో పాల్గొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొంటూ, తెలంగాణ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలపై స్పందించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.11,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య కేవలం విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాల సమస్య మాత్రమే కాదని, ఇది సామాజిక సమస్యగా మారిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే పరిస్థితి నెలకొంటోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రూ.11,300 కోట్ల బకాయిలను విడుదల చేయడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన జీవో నంబర్లు 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఢిల్లీలోని జంతర్‌మంతర్ తరహాలో హైదరాబాద్ ధర్నా చౌక్‌లో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.సీపీఐ రాష్ట్ర నాయకులు సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడేందుకు ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సీతామహాలక్ష్మి, వగ్గెల పూజ, సీపీఐ నాయకుడు గోపాల్‌రావు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, బీసీ, మాల మహానాడు, గిరిజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాలలో బిఎల్ఏలతో సమీక్ష సమావేశం

## ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్





అలంపూర్ జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాలలో ఎస్ఐఆర్ పై బిఎల్ఏ తో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరంముఖాముఖి సమావేశంలో బూత్ స్థాయి నాయకులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి సిద్దేశ్వర్ హాజరయ్యారు.మొదటగా ఎర్రవల్లి, ఇటిక్యాల మండలంలోని నాయకులు వారికి ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అత్యద్భుత కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లటంలో మనమందరం ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే పార్టీ అని, ఇట్టి కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు, ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లే విధానం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూఅలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో బిఎల్ఏ. ల పాత్ర అత్యంత కీలకమని డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ఉన్నటువంటి ఓటర్ మహాశయులందరికీ తెలిసేలా ముందుకు తీసుకువెళ్లాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ప్రతి బూత్‌లో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు కార్యకర్తల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అలంపూర్ నియోజకవర్గ బిఎల్ఏ ల ఇన్చార్జి షేక్షావలి ఆచారి, ఎర్రవల్లి మండల పార్టీ అధ్యక్షులు పుటాన్ దొడ్డి వెంకటేష్ యాదవ్, ఇటిక్యాల మండల అధ్యక్షులు రుక్మాంధ్ర రెడ్డి, ఇన్చార్జిలు జిల్లా నాయకులు, ఆయా గ్రామాల బిఎల్ఏ. లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ కార్యాలయం నుంచి గోదావరి పుష్కరాలు2027 భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం



భూపాలపల్లి జిల్లా :25 జూలై (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి ఎస్పీ కార్యాలయంలోకమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, సీసీటీవీలతో పకడ్బందీ భద్రతకు ఆదేశాలుగోదావరి పుష్కరాలు2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) శ్రీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ రాష్ట్రంలోని పుష్కర జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా పుష్కర ఘాట్‌ల వద్ద , కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలు వంటి భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఏడీజీపీ ఆదేశించారు. అలాగే భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో గోదావరి పుష్కరాల సమయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఎస్ బి ఇన్‌స్పెక్టర్ నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యా మందిర్ కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

## మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం అందజేసిన పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షుడు హరీష్

అయిజ జులై 25 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోనిశ్రీ ఆదర్శ విద్యా మందిర్ పేరుతో అనధికారికంగా కోచింగ్ సెంటర్, హాస్టల్ నిర్వహణపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవలసిందిగా పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో విద్యార్థులు మండల ఎంఈఓ. రాములు దయాల్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅయిజ మండల కేంద్రంలోని ఆదర్శ విద్యా మందిర్ స్కూల్ పేరుతో కోచింగ్ సెంటర్, హాస్టల్ నిర్వహించబడుతున్నట్లు తెలిసింది. అక్కడ సుమారు 300 మంది విద్యార్థులు, విద్యార్థినులను హాస్టల్ పేరుతో ఉంచి కోచింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం ఉందని అన్నారు.సదరు కోచింగ్ సెంటర్, హాస్టల్ నిర్వహణకు

సంబంధించి సంబంధిత శాఖల అనుమతులు (పర్మిషన్లు) ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి విచారణ జరిపించవలసిందిగా కోరారు.ఒకవేళ అవసరమైన అనుమతులు లేకుండా సంస్థను నిర్వహిస్తున్నట్లు తేలిన పక్షంలో, చట్టపరమైన నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకొని, అవసరమైతే సదరు సంస్థను సీజ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు. మల్దకల్ మండల అధ్యక్షులు ప్రభు వరుణ్, కార్యదర్శి చందు పాల్గొన్నారు.

# అనంతగిరిలో ఘనంగా గీతా పారాయణం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25 ( విజన్ ఆంధ్ర ) : తొలి ఏకాదశి పురస్కరించుకొని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన అనంతగిరి అనంత పద్మనాభ స్వామి ఆలయం ఆవరణలో గీతా వాహిని శనివారం ఆధ్వర్యంలో గీతా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రముఖ్, సిద్దార్థ కళాశాల డైరెక్టర్ కూర జయదేవ్ మాట్లాడుతూ,నిత్య జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం భగవద్గీత చూపుతందన్నారు. భగవద్గీత ఒక పుస్తకం కాదని, భగవద్గీత సారాంశాన్ని తెలుసుకున్న వారు జీవితంలో ఎదురవుతున్న అన్ని సమస్యలను సులువుగా అధిగమిస్తారని తెలిపారు. ప్రపంచంలో చాలా దేశాలు భగవద్గీత ను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. గీతా వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన గీతా పారాయణం మొదటి రోజు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం సాధారణ విషయం కాదన్నారు. గీతా వాహిని అధ్యక్షురాలు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ, శనివారం ప్రారంభమైన గీతా పారాయణం ఇంకా ఎనిమిది రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత వాహిని ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య, ప్రధాన కార్యదర్శి కె.జయశ్రీ, కమిటీ సభ్యులు కే. విజయ, స్వరూప, ఎస్. మాధురి, ఝాన్సీ రాణి, వరలక్ష్మి, ఎం.స్వాతి, నీరజ, సరళ, సంజీవరాణి, సునీత, రజిత, లక్ష్మి, అపర్ణ, జోత్స్న, నాగరాణి, సరిత, స్వాతి, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, నాయకులు అమరేందర్ రెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలి

## జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట, జూలై 25 (విజన్ ఆంధ్ర) విద్యా ఫలితాల్లో వచ్చే సంవత్సరం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. శనివారం మరికల్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్ లో మరికల్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్స్ మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా జరుగుతోంది, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు అనే విషయాన్ని ప్రత్యక్షంగా చూడాలనే ఆసక్తితో శిక్షణ కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. వచ్చే ఏడాది మన జిల్లా విద్యా ఫలితాల్లో మరింత మెరుగైన స్థాయికి చేరుకొని, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఇప్పటి నుంచే మనమంతా కలిసి కృషి చేస్తే ఆ లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలం అన్నారు. రెండు రోజుల క్రితం ధన్వాడ మండలంలోని మందిపల్లి పాఠశాలను సందర్శించడం జరిగిందని, అక్కడ ఒక ఉపాధ్యాయుడు పిల్లలకు ఎంతో చక్కగా బోధించడం చూశానని, పిల్లలతో నిరంతరం సంభాషిస్తూ, పాటలు, మ్యాప్‌లు వంటి బోధనా సామగ్రిని ఉపయోగించి, వారు మరచిపోకుండా నేర్పించడం ప్రధానం అన్నారు. పిల్లలు నేర్చుకున్న విషయాలను గుర్తుంచుకోవడమే ముఖ్యమైన లక్ష్యం అని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమంలో ఇంగ్లీష్, గణితం వంటి ప్రాథమిక అంశాలు ఎంతో కీలకం అన్నారు. ఈ బలమైన పునాదిపైనే వారి భవిష్యత్తు విద్య నిర్మాణం జరుగుతుందన్నారు.అందుకే ప్రతి ఉపాధ్యాయుడు బోధనను మరింత ఆసక్తికరంగా, పిల్లల భాగస్వామ్యంతో నిర్వహిస్తే వారు నేర్చుకున్న విషయాలను ఎప్పటికీ మర్చిపోరనీ, పిల్లలు టీవీలో చూసిన పాటలు, సినిమాలు ఎందుకు గుర్తుంచుకుంటారంటే, అవి వారి మనసులో బలంగా ముద్రపడతాయని చెప్పారు. అదే విధంగా వీడియోలు, డిజిటల్ పాఠాలు, ఆన్ లైన్ బోధనా వనరులను కూడా ఉపయోగిస్తే వారు త్వరగా అర్థం చేసుకుని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మనం కొత్త పద్ధతులను నేర్చుకుంటామనీ, ప్రతిరోజూ ఒకే విధంగా బోధించడం కాకుండా, కొత్త ఆలోచనలు, వినూత్న బోధనా పద్ధతులు, బోధనా సామగ్రిని ఉపయోగించడం ద్వారా ఉపాధ్యాయులకు కూడా సంతృప్తి కలుగుతుందనీ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కొంత అదనపు శ్రద్ధ, సమయం, శక్తి కేటాయించడం చాలా అవసరం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎన్నో సామాజిక, ఆర్థిక సవాళ్ల మధ్య నుంచి వస్తుంటారనీ తెలిపారు. భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఆమె పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ఉపాధ్యాయులకు ఒక విషయం చెబుతుంటానని, తల్లిదండ్రులు చెప్పిన మాట కంటే, ఉపాధ్యాయులు చెప్పిన మాటనే పిల్లలు ఎక్కువగా నమ్ముతారన్నారు. ఒక విద్యార్థికి "నువ్వు చేయలేవు" లేదా "నీకు మార్కులు రావు" అని చెప్పితే, అతను అదే నిజమని నమ్మి ముందుకు సాగలేడనీ,నా జీవితంలో కూడా అలాంటి అనుభవం ఉంది అని ఆమె గుర్తు చేశారు. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి మాట పిల్లల మనసులో బలంగా నిలిచిపోతుందనీ,అందుకే మీరు చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పని విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలనీ చెప్పారు. భాషలోనూ, ప్రవర్తనలోనూ, బోధనలోనూ మీరు సరైన ఉదాహరణగా ఉండాలనీ సూచించారు. మన నారాయణపేట జిల్లా వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ, ఇక్కడ ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, మంచి విద్యార్థులు ఉన్నారనీ, అందువల్ల మీ బాధ్యత కూడా అంతే ఎక్కువగా ఉంటుందన్నారు.మీ అందరూ ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పూర్తిగా అమలు చేస్తారని ఆశిస్తున్నాననీ, జిల్లా యంత్రాంగం కూడా మీకు అవసరమైన ప్రతి విషయంలో అండగా ఉంటుందనీ ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా మూడో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు ను కలెక్టర్ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ కోటి, ఎం ఇ వో కరిముల్లా, ఏ ఎం వో విద్యా సాగర్, మాస్టర్ ట్రైనీ లు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి ఒక్క మొక్కను మహా వృక్షంలా ఎదిగేలా బాధ్యతగా సంరక్షించాలి





సూర్యాపేట జూలై 25:(విజన్ ఆంధ్ర )పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఏకకాలంలో జిల్లా పోలీసు సిబ్బంది 1500 మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో ఏకకాలంలో సామూహికంగా 1500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. చెట్లు, అడవులు పెంచడం వల్ల పర్యావరణ రక్షణకు, సమృద్ధిగా వర్షాలు కురవడానికి ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, నాటిన ప్రతి ఒక్క మొక్కను మహా వృక్షంలా ఎదిగేలా బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. పోలీసులు అత్యంత ప్రాదాన్యమైన శాంతిభద్రతల విధులతో పాటు సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఎల్-నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని నీటి ఎద్దడిని తట్టుకొని పండే పంటలవైపు రైతులు ఆలోచన చేయాలని అన్నారు. జిల్లా యంత్రాంగంలో పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత కలిగిన శాఖ అని పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుంది అని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అనేక ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి శాంతి భద్రతల రక్షణలో నిరంతరంగా కృషి చేస్తూన్నారు అన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా ఎస్పీ కృషి చేస్తున్నారని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పోలీస్ క్యాంటీన్, పరేడ్ గ్రౌండ్, జిమ్ లాంటి వసతులు ఏర్పాటు చేశారని, ఆహ్లాదకరమైన వాతావరణ కల్పన కోసం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది అని తెలిపారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒకేసారి పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. జిల్లా పోలీసు శాఖ అధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటుతున్నారు అన్నారు. శాంతి భద్రతల పరరక్షణలో నిరంతరం కృషి చేస్తున్నాము అని తెలిపినారు. చెట్లు పెంచడం అడవులు పెంచడం వల్ల వాతావరణ పరిస్థితులు అనుకూలించి మంచి వర్షపాతం నమోదవుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువగా వర్షపాతం నమోదవుతుందని దీనికి అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటలు రైతులు పండించాలని దీనిపై పోలీస్ శాఖ రైతులకు అవగాహన కల్పిస్తుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, దసఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, ఎమ్. అశోక్, సాయిరాం, రాజశేఖర్, కె. అశోక్, అన్వర్, అఖిల్, ఎస్ఐ లు యాదవేందర్, మహేష్, మౌనిక, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి



సూర్యాపేట జూలై 25:(విజన్ ఆంధ్ర)నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కాంట్రాక్టర్లు నిర్మించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా సిసి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,32వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, షేక్ జహీర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో విత్తన మేళా

## జిల్లా వ్యవసాయ అధికారి బి.కవిత



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలోని అన్ని మండల కేంద్రాల రైతు వేదికలలో జూలై 27 నుండి 29 వరకు 'విత్తన వేంళా' నిర్వహించబడుతోందని జిల్లా వ్యవసాయ అధికారి బి.కవిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్-నినో పరిస్థితుల దృష్ట్యా విత్తన మేళా సందర్భంగా ప్రత్యామ్నాయ పంటల సాగు, అత్యవసర ప్రణాళిక పై రైతులకు అవగాహన కల్పించే సమావేశాలను ఏఈఓలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. అంతేకాకుండా మేళా సమయంలో విత్తన వ్యాపారులు రైతు వేదికలలో కౌంటర్లను ఏర్పాటు చేసి అత్యవసర ప్రణాళికలో భాగంగా ప్రోత్సహిస్తున్న పంటల విత్తనాలన్నింటిని అందుబాటులో ఉంచాలని ఆమె ఆదేశించారు. రైతుల సౌలభ్యం కోసం అన్ని కంపెనీలకు చెందిన వివిధ రకాల విత్తనాలు ఒకే చోట లభించే అవకాశాన్ని రైతులు వినియోగించుకో కోవచ్చునని ఆమె సూచించారు. విత్తన మేళా గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, గరిష్ట సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేలా చూడాలని ఎంఏఓ, ఏఈఓ లను జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు.

# జిల్లాలో 84 శాతం డిజిటలైజేషన్..

## ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తయ్యేలా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అన్నారు. ఇంటింటికి ఎన్యుమరేషన్ ఫారాలను ఇచ్చినందున ఇంకా జిల్లాలో ఫామ్స్ పూరించి ఇవ్వని వారితో కలెక్ట్ చేసి నిర్దేశిత గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 84 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. గతంలో పూర్తయిన మ్యాపింగ్ డేటాను సంబంధిత సూపర్వైజర్లు, బిఎల్వోలు మరోసారి చెక్ చేయాలన్నారు. ఆగస్టు మూడవ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున వచ్చే వారంలో సంబంధిత అధికారులు మరింత బాధ్యతగా పని చేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వంద శాతం పూర్తయ్యేలా కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూభారతి, సాదాబైనామా దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తహసిల్దారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే పనులు వేగవంతం కావాలని, లైసెన్స్ సర్వేయర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. కుల, ఆదాయ, రెసిడెన్షియల్, తదితర ధ్రువపత్రాలకై దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో ఆయా సర్టిఫికెట్లను జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవిన్యూ) మధు మోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, తహసిల్దార్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటు జాబితాలో ఉండేలా చూడాలి



సూర్యాపేట సిటీ, జూలై 25:(విజన్ ఆంధ్ర)అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాల్సిన బాధ్యత బీఎల్ఓలు, బీఎల్ఏలపై ఉందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. నిజమైన అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని, అవసరమైన పత్రాలతో ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఎల్ఓ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వల్దాస్ దేవేందర్, దండ అరవింద్ రెడ్డి, బి ఎల్ ఓ లు షాహిన్, బంగారు పద్మ, అలివేలు, బి ఎల్ ఏ లు కొండల్, సోనీ, ఫయాజ్, జ్యోతి, వార్డు నాయకులు నాగరాజు, అనుదీప్, ఉమేష్, కమల్, వేణు, సృజన్ కుమార్, రాజీవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో సోలార్ మోడల్ గ్రీన్ ఎనర్జీని అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 25 మోడల్ గ్రామాల్లో ఇంటికి, వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందించేలా వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించాలి తూడుకుర్తి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో పూర్తి స్థాయి సోలార్ ఎనర్జీని అభివృద్ధిని చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశాలు,సోలార్ ఇంధన వినియోగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రోత్సహిస్తూ, స్వయం సమృద్ధి కలిగిన గ్రీన్ ఎనర్జీ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలను మోడల్ సోలార్ గ్రీన్ ఎనర్జీ గ్రామాలుగా అభివృద్ధికి 100% సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాగర్‌కర్నూల్నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామం, బల్మూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పనులపై కలెక్టర్ అధికారులతో ఆరా తీశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సంబంధిత గ్రీన్ ఎనర్జీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించడంతో పాటు, వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న పంపుసెట్లను కూడా దశలవారీగా సోలార్ విద్యుత్‌తో అనుసంధానం చేసేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమనరాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా రైతులపై విద్యుత్ భారం తగ్గడమే కాకుండా, నిరంతర విద్యుత్ సరఫరాకు కూడా అవకాశం ఏర్పడుతుందని,ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న సోలార్ విద్యుత్ నమూనాను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి, అలాగే 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ సరఫరా విజయవంతంగా కొనసాగుతోందని, అక్కడ సాధించిన ఫలితాలను ఆదర్శంగా తీసుకుని, అదే తరహాలో జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం తుడుకుర్తి, బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి రెండు గ్రామాల్లో కూడా పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ వ్యవస్థను అమలుకు రైతులకు అవగాహనకల్పించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న గృహ జ్యోతి విద్యుత్ కనెక్షన్ల సంఖ్య, విద్యుత్ వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల మొత్తం సంఖ్య, వాటి హార్స్‌పవర్ సామర్థ్యం, ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ వివరాలకు సోలార్ ఎనర్జీగా మార్చేందుకు రైతులకు ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. తూడుకుర్తి గ్రామంలో 2 కే డబ్ల్యూ ఆర్ టి ఎస్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు, 907 గృహ జ్యోతి కలెక్షన్లు ఉన్నాయని , సోలార్ ఎనర్జీ ఏర్పాటుకు అణువుగా ఉన్న 639 ఇండ్లను గుర్తించినట్లు, 78 ఇండ్లకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించడం జరిగిందని, బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 2 కె డబ్ల్యూ ఆర్ టిఎస్ప్లాంట్ఏర్పాటుతోపాటు గ్రామంలో ఉన్న 114 గృహ జ్యోతి కలెక్షన్లు ఉన్నాయని 101 ఇండ్లు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు కలెక్టర్కు వివరించారు. అదేవిధంగా తుడుకుర్తిలో 633, విద్యుత్ అవసరాల కోసం 7.5 పంపుసెట్లు వినియోగంలో ఉన్నాయని, 98 వ్యవసాయ మోటార్లకు సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో తెలంగాణ యస్.పి.డి.సి.ఎల్ డియర్ మోహన్ రెడ్డి,డిఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుడ

# రేగులగూడెంలో గోరింటాకు సంబరాలు





కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 25 (విజన్ ఆంధ్ర) : ఆషాడ మాసం వచ్చిందంటే చాలు ఆడవాళ్లకు ఆనందమే ఆనందం. చినుకు చినుకు వానలతో.. చిగురుటాకులు చిగురించగా.. ప్రకృతి సోయగాలులతో.. సౌందర్యవంతంగా వాతావరణం ప్రకాశిస్తుంది. లేలేత భానుడి ప్రకాశంలో.. పూల చెట్లనుంచి మొదలుకొని, ఆకులు సైతం.. పచ్చని పందరిని తలపిస్తోంది. ఆషాడ మాసం ప్రారంభంలో గోరింటాకు పండుతోంది. దీంతో అతివలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గోరింటాకును పెట్టుకోవాలని సంబరపడిపోతారు. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం లో మహిళలు మూకుమ్మడిగా గోరింటాకు సంబరాలను చేసుకోవడం ఒక ప్రత్యేకత. ఇక్కడి మహిళలు సమిష్టిగా గోరింటాకు ను చెట్లనుంచి ఆకులను తెంపుకొని వచ్చి, పాతకాలం నాటి రోలు లో దంచుకోవడం ఆనవాయితీ. రోలు రోకలి ద్వారా దంచిన గోరింటాకు ఎక్కువ ఎర్రగా పండుతుందని ప్రతీతి!. అలాగే ప్రకృతి కి దగ్గరగా పడతులు గోరింటాకు పెట్టుకునే ముచ్చటతో పరవశించిపోతారు. ఒక్కొక్కరుగా తమదైన శైలిలో గోరింటాకును చేతులకు , కాళ్లకు సైతం అరిచేతులు, అరి పాదాలకు పెట్టుకుంటారు. ఎవరికి ఎక్కువగా ఎర్రగా పండినట్లయితే... వారికి వారి భర్త నుంచి ప్రేమ, అభిమానం, ఆప్యాయతలు, అనురాగాలు, అమితంగా ఉంటున్నాయని సంకేతంగా సతీమణులు భావిస్తున్నారు. ఆరంజ్ కలర్ నుంచి ఎరుపు, మెరున్ కలర్ వరకు వివిధ రకాలలో.. వివిధ రూపాలలో మహిళలు గోరింటాకును అందంగా అలంకరించుకుంటారు. కొంతమంది తల వెంట్రుకలకు సైతం గోరింటాకు పెట్టుకోవడం వల్ల కుదురుగా, నలుపుదనంతో పాటు తలపోటు రాకుండా, కూడా ప్రశాంతంగా చల్లగా ఉంటుందని, నమ్మకంగా గోరింటాకు పెట్టుకుంటారు. శాస్త్ర రీత్య తో పాటు ప్రాచీన ఆచార సాంప్రదాయాలకు ఆలవాలంగా గోరింటాకు పండుగను మహిళలు సంబరంగా చేసుకోవడం సంతోషంగా భావిస్తున్నారు.

# జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ 2027 తయారీపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. దేవిడ్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25,(విజన్ ఆంధ్ర)భారత జనగణన 2027లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గ్రామ, పట్టణ డైరెక్టరిల వివరాల సేకరణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల స్థాయిలో సేకరించే సమాచారం అత్యంత ఖచ్చితత్వంతో, నాణ్యతతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ – 1951 జనగణన నుండి నిరంతరం ప్రచురితమవుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల జనాభా, సామాజిక, ఆర్థిక, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించే ప్రభుత్వ ప్రామాణిక గ్రంథంగా నిలుస్తోంది. అభివృద్ధి ప్రణాళికలు, పరిపాలన, పరిశోధన, విధాన రూపకల్పనలో ఈ హ్యాండ్‌బుక్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హ్యాండ్ బుక్ లో పార్ట్ – లో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్ – బి లో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. విద్య, వైద్య సౌకర్యాలు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్ సేవలు, విద్యుత్, భూమి వినియోగం, సాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, హస్తకళలు, పట్టణ మౌలిక సదుపాయాలు, మురికివాడల వివరాలు తదితర అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడుతుందని తెలిపారు.. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార సేకరణ జరుగుతుందని తెలిపారు. ఛార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. డేటా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ/పట్టణ కోడ్లు సక్రమంగా నమోదు చేయాలని, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయాలని, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులతో సరిపోలే విధంగా సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. డేటా భద్రత పరంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, పోర్టల్ మాత్రమే ఉపయోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా / వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని, పని పూర్తయిన వెంటనే లాగ్ అవుట్ చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి గురవయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణయ్య, శిక్షకుడు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో సోలార్ మోడల్ విలేజ్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం



మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, జూలై 25(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ కింద అమలు చేస్తున్న 'సోలార్ మోడల్ విలేజ్' కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో సోలార్ విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ, టీజీ రెడ్కో (౧+=జుణజూ) అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ మేరకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 'తెలంగాణ మోడల్ సోలార్ గ్రామాల' కార్యక్రమం కింద 81 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా వెన్నచేడ్ గ్రామాన్ని సోలార్ గ్రామంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, ఆసక్తి ఉన్న రైతులకు వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పంపులు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామంలో మొత్తం 726 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా, వాటిలో 261 గృహాలు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లకు అనువుగా ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటివరకు 116 గృహాల్లో 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న 447 వ్యవసాయ మోటార్ కనెక్షన్లలో 64 మంది రైతులకు 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల సోలార్ పంపుసెట్లు అమర్చినట్లు నివేదించారు. మిగిలిన పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెడ్కో జిల్లా మేనేజర్ కె. మనోహర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, టీజీఎస్‌పీడీసీఎల్ ఎస్.ఈ భీమా నాయక్, విద్యుత్ శాఖ డి.ఈ లక్మన్ నాయక్, ఏ.డి.ఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ విద్యార్థులకు 20 వేల ఉద్యోగాలు ఇవ్వాలి

## -ఎంపీ, బీసీ నాయకుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

ఎల్బీనగర్, జులై 25 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని, పోలీస్ ఉద్యోగాల భర్తీల సంఖ్యను 5 వేల నుంచి 20 వేలకు పెంచి, నోటిఫికేషన్ విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం దిల్‌సుఖ్‌నగర్‌లో ఎస్ఐ, పీసీ ఉద్యోగాల వయోపరిమితి పెంపు కోరుతూ నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. 5 వేల ఉద్యోగాలు వద్దు.. 20 వేల ఉద్యోగాలు ముద్దు" అంటూ నినాదాలతో ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. ఎస్సై ఉద్యోగాల వయోపరిమితిని 38 సంవత్సరాలకు, పీసీ ( కానిస్టేబుల్ ) ఉద్యోగాల వయోపరిమితిని 36 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. వయోపరిమితి కారణంగా అర్హత కోల్పోతున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని?, నిరుద్యోగ భృతి ఎక్కడా?,

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి, నోటిఫికేషన్లు జారీ చేసి, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగుల జేఏసీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజలింగం కాలనీ సమస్యల పరిష్కరించేందు కృషి చేయాలి

## బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్‌కు రాజలింగం కాలనీ కమిటి వినతి



బోడుప్పల్,జూలై 25(విజన్ ఆంధ్ర) : రాజలింగం కాలనీ ఫేజ్-1లో రోడ్డు అభివృద్ధి, పార్కు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కాలనీ సంఘం ప్రతినిధులు బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో రహదారి సమస్యలతో పాటు పార్కు కంపౌడ్ వాల్ నిర్మించేందుకు ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బొమ్మక్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రోడ్లు, పార్కు అభివృద్ధి పనులకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం స్థానిక ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని పేర్కొన్నారు. కలిసిన వారిలో కాలనీ అధ్యక్షుడు పి.మల్లేష్, రవి,బాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం



సూర్యాపేట సిటీ, జూలై 25:(విజన్ ఆంధ్ర)దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి సాధ్యమవుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ విజయాంజనేయ దేవాలయ శ్రీరామ్ నగర్ లో 8 లక్షల వ్యాయంతో నిర్మించిన స్వాగత ద్వారాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చేపడుతున్న అభివృద్ధి పనులకు అందరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్వాగత ద్వారం నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో ఆలయానికి మరింత శోభ చేకూరిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జహీర్, నాగుల వాసు, కుంభం రాజేందర్, ఆలయ అధ్యక్షుడు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగవెల్లి దశరథ, కీసర అంజన్ రెడ్డి, పోతుగంటి రామారావు, సామ వెంకటరెడ్డి, గడ్డం ప్రతాపరెడ్డి, నాగవెల్లి ప్రభాకర్, కొలిశెట్టి శ్రీకాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ ల సంక్షేమానికి టిడిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది



బద్వేలు, జూలై 25 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి సీనియర్ ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ మహబూబ్ బాషా (బిగ్ బాస్) నేడు శనివారం ఉదయం బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి నీ తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి పట్టణంలోని ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పలు అంశాలపై చర్చించారు అనంతరం ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని ముస్లిం మైనార్టీల పట్ల టిడిపి పార్టీ ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అదేవిధంగా మైనార్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి, టిడిపి పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు మీ యొక్క సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని కావున ప్రతి ముస్లిం సోదరుడు, సోదరి టిడిపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభ్యర్థుల గెలుపుకు విశేషంగా కృషి చేయాలని ఆయన వారిని కోరారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు అనేకమంది పాల్గొన్నారు

## అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి



కడప, జూలై 25( విజన్ ఆంధ్ర) కడప పట్టణంలోని చిన్న చౌకు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివశంకర్ నేడు అనారోగ్యంతో మృతి చెందారు ఆయన మృతితో వారి కుటుంబం మరియు పోలీస్ శాఖలో విషాదం నెలకొంది చిన్న చౌకు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివశంకర్ 2009 బ్యాచ్ కు చెందిన వ్యక్తిగా తెలిసింది గత కొంతకాలంగా లివర్, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శివశంకర్ ను హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స కొరకు చేర్పించడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ నేడు తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు కానిస్టేబుల్ శివశంకర్ ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించేవాడని తోటి ఉద్యోగులు తెలిపారు అలాంటి వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని శివశంకర్ మృతికి పోలీసు అధికారులు, సాహోద్యోగులు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు

# 26 తేదీన కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ ప్రారంభించనున్న కిషన్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 24 జూలై సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్నుప్రారంభించనున్న గౌరవ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డిగౌరవ కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు 2026 జూలై 26న కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గౌరవ కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సంతోష్ కుమార్ వర్మ మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.కొమరవెల్లి మల్లన్న ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సౌకర్యార్థం, ఇటీవల వేసిన మనోహరాబాద్ ‑ సిద్దిపేట కొత్త రైలు మార్గంలో (మనోహరాబాద్ ‑ కొత్తపల్లి కొత్త రైలు మార్గం ప్రాజెక్ట్లో భాగంగా) ఒక నూతన రైల్వే స్టేషన్ నిర్మించబడినది . సుమారు రూ. 6 కోట్ల వ్యయంతో పూర్తి అయిన ఈ కొమరవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్లో హై లెవెల్ ప్లాట్ ఫారమ్




తోపాటు ప్లాట్ ఫారమ్ పై కప్పు, ప్రయాణికులు వేచి ఉండే గది, ప్లాట్ఫారమ్పై తాగునీటి కుళాయిలు మొదలైన సౌకర్యాలు ఏర్పాటుచేయబడినాయి. ఈ స్టేషన్ ఆలయదర్శనార్థం వచ్చే అసంఖ్యాక యాత్రికులకు ప్రయోజనం చేకూర్చే విధంగా నవోదయానికి నాంది పలికిందిప్రస్తుతం, సికింద్రాబాద్ మరియు సిద్దిపేట స్టేషన్ల మధ్య లో నాలుగు డెమూ సర్వీసులు నడుస్తున్నాయి. వీటికి ఇప్పుడు కొమరవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్లో అదనపు స్టాపేజీని ఏర్పాటు చేయడమైనది. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా, గౌరవ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇతర ప్రముఖులతో కలిసి, కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్ నుండి సిద్దిపేట ‑ సికింద్రాబాద్ డెమూ రైలు నంబర్ 77654 ను జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ ప్యాసింజర్ రైలు సేవలు తెలంగాణ రాజధాని ప్రాంతానికి తక్షణ ప్రాంతీయ అనుసంధానాన్ని కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో మరింత దూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు కూడా వీలు కల్పిస్తాయి. కొత్త కొమురవెల్లి పుణ్యక్షేత్రం స్టేషన్, కొమరవెల్లి మల్లన్న ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన ప్రవేశ సౌలభ్యాన్ని కల్పిస్తుంది. అలాగే, ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు వంటి స్వల్ప దూర ప్రయాణికుల అవసరాలను కూడా తీరుస్తుంది. ఈ స్టేషన్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ఈ ప్రాంతంలో సామాజిక‑ఆర్థికాభివృద్ధి పెంపొందించడానికి కూడాసహాయపడుతుంది

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### .తెలియని లింకులు, ఓటిపి లు ఎవరికీ చెప్పొద్దు.
### ..ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
### .సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలి
### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట, జూలై 25 ( విజన్ ఆంధ్ర) ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా ఆన్లైన్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు, సోషల్ మీడియా, ఫేక్ కాల్స్, ఫేక్ లింకుల ద్వారా మోసాలు అధికమవుతున్నాయని తెలిపారు.సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు, కస్టమర్ కేర్ ప్రతినిధుల పేరుతో ఫోన్ చేసి ఓటిపి లు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు అడిగి డబ్బులు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. అలాంటి కాల్స్ వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు.అలాగే మీ కేవైసీ గడువు ముగిసింది, లాటరీ గెలిచారు, పార్సిల్ ఆగిపోయింది, జాబ్ ఆఫర్ వచ్చింది, ఉన్నత అధికారులు ఫోటోలు వాట్సప్ మెసేజ్ లు చేసి డబ్బులు పంపాలని అలాంటి సందేశాలు పంపి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల మొబైల్ ఫోన్లలో హానికరమైన యాప్లు ఇన్స్టాల్ అయి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మాయం అయ్యే అవకాశముందని చెప్పారు.సోషల్ మీడియా వేదికల్లో ఫేక్ అకౌంట్లు సృష్టించి ఫోటోలు, వీడియోలను దుర్వినియోగం చేయడం, పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి మోసం చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో అపరిచితులపై నమ్మకం ఉంచరాదని సూచించారు.ఆన్లైన్ షాపింగ్ సమయంలో అధికారిక వెబ్సైట్లు, నమ్మకమైన యాప్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఫేక్ వెబ్సైట్లు, తక్కువ ధరల ఆఫర్ల పేరుతో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, యువత, వ్యాపారులు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. అప్రమత్తతే సైబర్ మోసాలకు ప్రధాన ఆయుధం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఎంఎంసీ ఎల్బీనగర్ జోన్ లో ఎస్ఐఆర్ ఫారాలు అందజేయాలి

### ఎంఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో

ఎల్బీనగర్, జూలై 25 (విజన్ ఆంధ్ర): ఎంఎంసీ ఎల్బీనగర్ జోన్ లో ఎస్ఐఆర్ ఫారాలు సబ్మిట్ చేయని ఓటర్లందరూ ఆదివారం తప్పనిసరిగా ఫామ్ సబ్మిట్ చేయాలని ఎంఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో అన్నారు. వరుసగా మూడో ఆదివారం కూడా ఎల్బీనగర్ నియోజకవర్గం ఉద్యోగులందరం విధులను నిర్వహిస్తున్నామని, తాము ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్లో బిఎల్ఓ లు, సూపర్వైజర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. 50 శాతం మంది ఎన్యుమరేషన్ ఫారాలు నేటికీ సబ్మిట్ చేయనందున వారింటికి వెళ్లి బి ఎల్ వో లు పని చేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాక వాటన్నింటినీ డిజిటైజ్ చేయటంలో బి ఎల్ వో లు బిజీగా ఉంటారని కనుక హెల్ప్ డెస్క్ లను ఉపయోగించుకొని ఎన్యూమరేషన్ ఫారాలను సబ్మిట్ చేయాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతానలేమికి అత్యాధునిక ప్రత్యేక చికిత్స విధానం

### -ఎల్బీనగర్ డాక్టర్స్ కాలనీలోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ లో ప్రత్యేక కార్యక్రమం




ఎల్బీనగర్, జులై 25 (విజన్ ఆంధ్ర): నేటి ఆధునిక యుగంలో సంతాన సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నిపుణులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని ఎల్బీనగర్ డాక్టర్స్ కాలనీలోని మనోజ్ఞ ఫెర్టీ9 వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ శృతి మంత్రీ అన్నారు. మారుతున్న జీవనశైలి, ఉద్యోగ ఒత్తిడి, ఆలస్య వివాహాలు వంటి కారణాల వల్ల ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్నప్పటికీ, ఆధునిక వైద్య సాంకేతికత, సరైన సమయంలో చికిత్స ప్రారంభించడం ద్వారా విజయవంతమైన గర్భధారణ అవకాశాలను గణనీయంగా పెంచవచ్చునని తెలిపారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 ఎల్బీనగర్ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోని 11 ఫెర్టీ9 కేంద్రాల్లో నీడిల్‑ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. దీని ద్వారా రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి, ఆందోళనను తగ్గించవచ్చని తెలిపారు. హైదరాబాద్లో ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్వర్క్గా పేరుగాంచిన ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో ఇది 1.8, ఆంధ్రప్రదేశ్లో 1.7కు చేరిందని ఫెర్టీ9 వైద్యులు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 11 ఫెర్టిలిటీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోందని వివరించారు. ప్రపంచ స్థాయి ఫెర్టిలిటీ చికిత్సలతో వేలాది మంది దంపతులకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందిస్తోందన్నారు. పరిశోధన, నాణ్యమైన వైద్య సేవలు, రోగి‑కేంద్రిత సంరక్షణతో ఫెర్టిలిటీ రంగంలో విశ్వసనీయ సంస్థగా ఫెర్టీ9 కొనసాగుతోందని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహం పట్ల ఎమ్మెల్యే శంకరయ్య ద్వంద వైఖరి విడాలి

### అక్రమ నిర్మాణాలు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తుంది అధికార పార్టే
### ముఖ్య కూడలిలోనే అంబేద్కర్ విగ్రహం స్థాపించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం , సిపిఐ ఎమ్మార్పీఎస్, టీ ఎమ్ఆర్పిఎస్, మాల మహానాడు, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ, ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్ తదితర పార్టీల ఉమ్మడి డిమాండ్

రంగారెడ్డి బ్యూరో, జులై 25(విజన్ ఆంధ్ర భారతదేశంలో సమానత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తాలోనే సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతిష్ఠించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం , ఏం ర్ పి స్ , టీ . ఏం ర్ పీస్ , ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ పార్టీలు మరియు ప్రజా సంఘాలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్నాయి.

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం , సోదర భావం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని ఆయన్ని కొనియాడారు, అలాంటి మహనీయుని విగ్రహాన్ని భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలు ప్రతిష్ఠించుకొని గర్వంగా మాట్లాడుతుంటే షాద్నగర్ నియోజకవర్గం లో ఎందుకు భిన్నంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం దురదృష్టకరమని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు అఖిలపక్ష సమావేశంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తాల్లో ప్రతిష్టించి, వలయం ఏర్పాటు చేసి దానికి అంబేద్కర్ చౌరస్తా నామకరణం చేయాలని మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు , అధికారంలోకి




వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శంకర్ గారిలో మార్పు వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా వాళ్ల పార్టీ నాయకుల చేత అధికారులపై ఒత్తిడి తీస్తూ పరోక్షంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా నుంచి తీసివేయడానికి కారకులవుతున్నాడని దుయ్యబట్టారు, బాబాసాహెబ్ అంబేద్కర్ కు వ్యతిరేకమా అని ప్రశ్నించారు, ఎన్నో పోరాటాలతో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం మహనీయుని విగ్రహం ప్రతిష్టించే సమయంలో అప్పుడున్న పోలీసులు నాయకుల తలపై గన్ని పెట్టి ప్రాణం తీస్తామని బెదిరించిన ప్రాణం పోయినా అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి తీరుస్తామన్న నాయకుల పోరాటాన్ని తక్కువ చేసి చూడడం తగదన్నారు, ప్రస్తుతం షాద్నగర్ చౌరస్తాలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిచ్చింది కాంగ్రెస్ నాయకులేనని, అందువల్లనే ఆక్సిడెంట్లు జరిగి చాలామంది మరణాలకు కార్పొరేటర్ అని తెలిపారు, , ట్రాఫిక్, సమస్యలకు కారణం అంబేద్కర్ విగ్రహం కాదని, రహదారులు మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలేనని తెలిపారు. అందువల్ల ముందుగా అన్ని అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించి, అనంతరం చౌరస్తాను శాస్త్రీయంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి, అంబేద్కర్ విగ్రహం జోలికి రావడం సమంజసం కాదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి లేదా తరలించడానికి ప్రయత్నిస్తే ప్రజలు సహించరు. అలాంటి ప్రయత్నాలను అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా అడ్డుకుంటాయి.షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ అందమైన సర్కిల్, రక్షణ కంచె, లైటింగ్, పచ్చదనం, సీసీ కెమెరాలు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి, ఆ ప్రాంతాన్ని ఆదర్శప్రాయమైన ప్రాంతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. లేకపోతే రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా వ్యవహరిస్తే, ప్రజలు సహించరని జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ గారు బాధ్యత వహించాలని అల్టిమేట్ మ్ జారీ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజల ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, బిఎస్పి షాద్నగర్ నియోజకవర్గం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండేటి మహేందర్ , ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, పోమాల జయప్రసద్, సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ బాధ్యులు ఈశ్వర్ నాయక్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు సింగపాగ జంగయ్య, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా బాధ్యులు మహేష్ మాల, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు దొడ్డి రవీందర్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జిల్లా నాయకులు జనార్దన్, టెలిఫోన్ వెంకటయ్య గారు, ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల నాయకులు బొబ్బిలి పాండు , ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాశ నాయక్, తదితర రాజకీయ ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలి

### ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ కుటుంబాలకు 100 శాతం ఉపాధి
### అడిషనల్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్
### మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

గద్వాల జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)జలసిరి,వీజీ రామ్,వన మహోత్సవం వంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంలా అమలు చేసి గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క), సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,ఉన్నతాధికారులతో కలిసి జల సిరి,వీబీ ‑ జీ రామ్,వన మహోత్సవం, 15త్ ఫైనాన్స్ కమిషన్,గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై అడిషనల్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి జలసిరి కార్యక్రమం ప్రాధాన్యత,నీటి సంరక్షణ అవసరం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు,ప్రతి ఊరికి ఊట




కుంటలు,ప్రతి పంటకు నీటి కుంటలు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే చర్యలు చేపట్టాలని తెలిపారు.ఆగస్టు 15లోపు జిల్లాలో ఒక లక్ష ఇంకుడు గుంతలను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వికసిత్ భారత్ ‑ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ కింద గ్రామీణ కుటుంబాలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిపై ఎలాంటి ప్రభావం పడకుండా పనులు కల్పించాలని ఆదేశించారు.12 కోట్ల పనిదినాల లక్ష్య సాధనకు సమష్టిగా కృషి చేయాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సుమారు 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కమిటీగా ఏర్పడి కూలీల సంఖ్య పెంచాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలన్నారు.జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు మరియు విలేజ్ ఆర్గనైజేషన్ భవనాల పనులను వేగవంతం పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ, జలసిరి, వీబీజీ రామ్,వన మహోత్సవం కార్యక్రమాల లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని,ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామీణ కుటుంబానికి ఉపాధి హామీ కింద విస్తృతంగా పనిదినాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ముషాయిదా బేగం,డీపీఓ శ్రీకాంత్,పంచాయత్ రాజ్ ఈ.ఈ ప్రభాకర్,వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి పురస్క రించుకుని కిటకిటలాడిన ఆలయాలు



అల్వాల్, జూలై 25,( విజన్ ఆంధ్ర): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకుని శనివారం అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే భక్తులుభారీగా తరలి వచ్చి, స్వామి వారినిదర్శించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, అల్వాల్ లోని శివాలయం, పండరీనాద ఆలయాలు తొలి ఏకాదశి పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. ఈ రోజు స్వామి వారిని దర్శించు కుంటే ఆయన అనుగ్రహం తో పాటు, ఇంట్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తులకు అపార నమ్మకం. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు,మంచి నీటి వసతి వంటివి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఓటు నమోదు ప్రతి ఒక్కరు బాధ్యత ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి తిరిగివ్వాలి

### తహసిల్దార్ హరికృష్ణ

గద్వాల జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి అందజేసిన ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్లు పూరించి తిరిగివ్వాలని గద్వాల తహసిల్దార్ హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గద్వాల మండల పరిధిలో ప్రస్తుతం 75 శాతం కంటే తక్కువ డిజిటలైజేషన్ నమోదైన మొత్తం 43 పోలింగ్ స్టేషన్లపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టిసారించి వంద శాతం ప్రక్రియను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాధాకృష్ణ కాలనీ, వీవర్స్ కాలనీ, భీమ్ నగర్, రెవిన్యూ కాలనీ, సుంకులమ్మ మెట్టు, నల్లకుంట, రాజీవ్ మార్గ్, గంజిపేట, కుంట వీధి, వేణు కాలనీ, రెండో రైల్వే గేట్, బురద పేట, షేరెల్లి వీధి, అశోక్ నగర్, రాతి బురుజు, సోమనాద్రి నగర్, శ్రీనివాస కాలనీ, చింతలపేట, వేణు కాలనీ, భవాని నగర్, తూర్పు దౌదర్ పల్లి, తెలుగు పేట, బీసీ కాలనీ, లింగం బావి కాలనీ, చిన్న అగ్రహారం, చింతలపేట, మద్రాస్ పేట, పూడూరు ఎస్సీ కాలనీ, అంబేద్కర్ నగర్, ఎర్రమట్టి వీధి, తదితర ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ల పరిధిలో తక్కువ డిజిటలైజేషన్ జరిగిందన్నారు. ఈ పోలింగ్ స్టేషన్ల పరిధిలో బీఎల్వోలు ఇంటింటి సర్వేను మరింత ముమ్మరం చేస్తున్నారని వీరికి ఓటర్లు సహకరించాలన్నారు. లక్ష్యానికి వెనుకబడిన పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక చర్యలు చేపట్టి గణనీయ పురోగతి సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

ప్రజలు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారమ్లను పూరించి ఆలస్యం చేయకుండా సంబంధిత బిఎల్ఓలకు అందజేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# బాలల రక్షణపై అధికారులకు అవగాహన శిక్షణ

## -రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం




ఎల్బీనగర్, జులై 25 (విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (టి ఎస్ ఎల్ ఎస్ ఏ), నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) సూచనల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్- 2024, పాఠశాల విద్యాశాఖతో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ల ప్రభుత్వ ఉపాధ్యాయులకు కోసం అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎ.కర్ణ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో పిల్లల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, విద్యా హక్కు, లైంగిక వేధింపుల నివారణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవలు అందించడంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ శిక్షణలో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి వినోద్ కుమార్, పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోక్సో చట్టం 2012, జువెనైల్ జస్టిస్ చట్టం, బాలల హక్కులు, పిల్లలపై జరిగే లైంగిక నేరాల నివారణ, పాఠశాలల్లో పిల్లల భద్రత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పిల్లల పట్ల సున్నితంగా వ్యవహరించి, ఎలాంటి వేధింపులు లేదా హక్కుల ఉల్లంఘనలు జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి అనూష మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పిల్లల సమస్యలను సకాలంలో గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ వారికి అవసరమైన న్యాయ సహాయం, కౌన్సెలింగ్, రక్షణ చర్యలు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణ మల్లిక, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.విప్లవ్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, అడ్వకేట్ విజయ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ సి.హెచ్. రవిలు పలు అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు (ప్రభుత్వ ఉపాధ్యాయులు), జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా నిరుద్యోగ యువతకు శుభవార్త

**డిజిటల్ వినియోగదారుల సేవల పోస్టులకు ప్రత్యేక నియామకాలు**

**జూలై 27న సికింద్రాబాద్‌లో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు**

**పదో తరగతి నుంచి డిగ్రీ వరకు అర్హులకు అవకాశం**

**నెలకు ₹17,553 వేతనం.. అదనంగా ప్రోత్సాహకాలు**

**తెలుగు, హిందీ, ఆంగ్ల భాషా నైపుణ్యాలకు ప్రాధాన్యం**

**ఎంపికైన వారికి రెండు రోజుల్లోనే ఉద్యోగంలో చేరే అవకాశం**

**బయోడేటా, ఆధార్, విద్యార్హతల ధ్రువపత్రాలతో హాజరు కావాలి**




కుత్బుల్లాపూర్, జూలై 24 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కార్యాలయం మరో ఉపాధి అవకాశాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ప్రైవేటు సంస్థలో డిజిటల్ వినియోగదారుల సేవల ప్రతినిధి (ణఅస్త్రఖ్రుశ్రీ జబరశీఎవతీ ని్వతీ-జఱఎవ =వజూతీవంవఅ్‌ఖఅజవ) పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధికా గౌడ్ తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉద్యోగ జీవితానికి శ్రీకారం చుట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు వినియోగదారుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించడం, వారి సందేహాలు, సమస్యలకు పరిష్కారాలు అందించడం, వినియోగదారుల వివరాలను నమోదు చేయడం, సంస్థ సేవలకు సంబంధించిన సమాచారాన్ని సమర్థవంతంగా అందించడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో మాట్లాడగలిగే నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు మొత్తం ₹17,553 వేతనం చెల్లించనుండగా, చేతికి ₹16,722 అందుతుందని తెలిపారు. అదనంగా ప్రోత్సాహక నగదు, ఇతర ఉద్యోగ సౌకర్యాలు కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికను మానవ వనరుల విభాగం నిర్వహించే ఇంటర్వ్యూతో పాటు సంస్థ ప్రతినిధుల ముఖాముఖి ఇంటర్వ్యూ ఆధారంగా చేపట్టనున్నారు. ఎంపికైన వారికి రెండు రోజుల్లోనే ఉద్యోగంలో చేరే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నియామకాలకు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులతో పాటు అనుభవం ఉన్నవారు కూడా అర్హులు. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులు కాదని స్పష్టం చేశారు. అయితే స్నాతకోత్తర విద్య చివరి సెమిస్టర్ పరీక్షలు రాయాల్సిన అభ్యర్థులకు అవసరమైన పరీక్షల కోసం సెలవులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఇంటర్వ్యూ వివరాలుతేదీ: జూలై 27, 2026 (సోమవారం)సమయం: ఉదయం 10:30 గంటలకువేదిక: ఆస్బెస్టాస్ స్టాఫ్ కాలనీ, రాష్ట్ర బ్యాంకు సమీపం, మాయాబజార్ హోటల్ వద్ద, ఖార్ఖానా, సికింద్రాబాద్.అభ్యర్థులు తమ బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు వెంట తీసుకురావాలని జిల్లా ఉపాధి కార్యాలయం సూచించింది. మరిన్ని వివరాల కోసం 9866465024, 6305449597 నంబర్లను సంప్రదించాలని అధికారులు తెలిపారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన ఉపాధిని పొందాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధికా గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక నియామక కార్యక్రమం ద్వారా అనేక మంది యువతకు ఉపాధి లభించే అవకాశముందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు

# ప్రభుత్వ అవుట్‌సోర్సింగ్ / కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగిగా ఉంటూ రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరికాదు.. తక్షణమే చర్యలు తీసుకోవాలి!



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై25(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ బేసిక్ గా కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గారె జయరాజ్, నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ వేదికలపై మాట్లాడటాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పర్వతగిరి మండలం తీవ్రంగా ఖండిస్తోంది.అని పర్వతగిరి బీజేపీ మండల అధ్యక్షుడు,హార్కావత్ వినోద్ తెలిపారు అనంతరం ప్రభుత్వ శాఖలో ఉద్యోగిగా ఉంటూ, విధులకు గైర్హాజరై బహిరంగ సభల్లో రాజకీయ విమర్శలు చేయడం, కేంద్ర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సర్వీస్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తూ విద్యార్థులకు, ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి, ఒక నిర్దిష్ట రాజకీయ అజెండాతో ప్రభుత్వ విధానాలను తప్పుపట్టడం అత్యంత దుర్మార్గం.అనిసదరు ఉద్యోగి సెలవు కూడా అధికారికంగా మంజూరు చేయించుకోకుండా ఇటువంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనడం వెనుక ఎవరి హస్తం ఉందో విచారించాలి.అని ప్రభుత్వ జీతం తీసుకుంటూ రాజకీయ పార్టీల కార్యకర్తలా వ్యవహరిస్తున్న ఇలాంటి ఉద్యోగులను ఉపేక్షించడం సరికాదు.అని నిబంధనలను ఉల్లంఘించి రాజకీయ వ్యాఖ్యలు చేసిన సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తక్షణమే విధుల నుండి తొలగించాలి.అని అనుమతి లేకుండా విధులకు గైర్హాజరై, రాజకీయ కార్యక్రమాలలో పాల్గొన్న తీరుపై సమగ్ర విచారణ జరిపించాలి అనిఒకవేళ శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.అని పేర్కొన్నారు

# 'అంబేద్కర్ అభయ హస్తం' అమలు చేయాలి

## 27న చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, జూలై 25 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ ఎరుకల నాంచారమ్మ డబల్ బెడ్ రూమ్ దగ్గర తొలి ఏకాదశి సందర్భంగా ఏకలవ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీవైకేఏస్(భారత ఎరుకల కులవృత్తుల అభివృద్ధి సేవా సంఘం) వ్యవస్థాపక అధ్యక్షుడు కండెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేవెళ్ల బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో ఎస్సీ ఎస్టీలకు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. దళిత, ఆదివాసి, గిరిజన తెగలకు 12 అంశాలతో కూడిన అంబేద్కర్ అభయహస్తం ప్రకటించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ,12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కార్పొరేషన్లకు రూ, 500 కోట్ల చొప్పున ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయిస్తామని చేవెళ్ల సభలో చెప్పి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అంబేద్కర్ అభయస్తం అమలు కాలేదన్నారు. అంబేద్కర్ అభయస్థ సాధనకై దళిత, ఆదివాసి, గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జంతర్ మంతర్ దగ్గర నిర్వహించే ధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి-యువత పోరాట విజయమే డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

## ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25. (విజన్ ఆంధ్ర) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థులు, యువత సాగించిన పోరాటానికి దక్కిన విజయమని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతర పోరాటానికి ఇది ఫలితమని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డీసీసీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లు, ప్లకార్డులతో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఇది ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన విజయమని పేర్కొన్నారు.విద్యా వ్యవస్థలో పారదర్శకతను నెలకొల్పాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ విజయోత్సవ సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఇరుకుల మంగ, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, డిసిసి కార్యవర్గ సభ్యులు మల్లేష్, కట్కర్ భీమ్రావు, తారీఖ్, శంకర్,ఆసిఫాబాద్ బాద్ పట్టణ టౌన్,రూరల్ అధ్యక్షులు రాపర్తి మురళి,మీర్ కాసిఫ్ ఇమ్రాన్,.నాయకులు తిరుపతి, సాఫీ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి

**పరిహారం చెల్లింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి, గౌరెల్లి , దేవాదుల ప్రాజెక్ట్ ల భూసేకరణ ప్రక్రియ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 25 (విజన్ ఆంధ్ర) 163జీ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి, గౌరెల్లి , చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిని వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లో ని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిధిలో 163జీ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని అధికారులు వివరించారు. భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపులను ఆలస్యం లేకుండా పూర్తి చేసి, అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా గౌరెల్లి , చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం పంపిణీ, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ప్రాజెక్టుల అమలుకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భూసేకరణ, పరిహారం చెల్లింపులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, వెంకన్న, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, భూసేకరణ విభాగ పర్యవేక్షకుడు జగత్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా దొద్దు ప్రధాని మోదీ బేషరతుగా రాజీనామా చేయాలి

**నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై జిల్లా కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం**

**ఎవనపర్తిలో రాజీవ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ**

**విద్యార్థుల ఆందోళనలపై పోలీసుల బలప్రయోగాన్ని ఖండించిన నేతలు**

**బీఆర్ఎస్ మౌనం వహించడం శోచనీయం**



ఎవనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 25 (విజన్ ఆంధ్ర)నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనతో దేశవ్యాప్తంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా చేపట్టిన ఈ నిరసన ప్రదర్శన జిల్లా కేంద్రంలో హోరెత్తింది.ఎరాజీవ్ చౌరస్తా నుంచి ఉధృతంగా ర్యాలీవనపర్తిలోని రాజీవ్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ కొవ్వొత్తుల ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. రేయింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల ఆశయాలను కేంద్ర ప్రభుత్వం తన నిర్లక్ష్యంతో మట్టిపాలు చేసిందని ఆరోపించారు. ప్రశ్నాపత్రం లీక్ కావడం కేవలం పరీక్షా లోపం మాత్రమే కాదని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఎమోదీ బహిరంగ క్షమాపణ చెప్పాలినీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన వైఫల్యానికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా పేరుతో అసలు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇది జరిగిన తప్పును కప్పిపుచ్చే కుట్ర అని విమర్శించారు. ఈ ఘటనకు రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ బేషరతుగా రాజీనామా చేసి, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎదేశవ్యాప్తంగా న్యాయమైన ఆందోళనలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులతో బలప్రయోగం చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, విద్యార్థులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఎబీఆర్ఎస్ మౌనం బాధాకరంవిద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడి అల్లాడుతున్న ఈ సమయంలో తెలంగాణలోని బీఆర్ఎస్ నాయకత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు.ఎవిద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసిన ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను అమలు చేయాలని, ప్రశ్నాపత్రాల లీక్‌కు కారణమైన వారిపై వేగవంతమైన విచారణ జరిపి చట్టపరంగా కఠిన శిక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, యువకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఉత్తమ సేవలకు 'ప్రగతి చక్ర' అవార్డుల ప్రధానం

## -నాగోల్ - బండ్లగూడ డిపో ఉద్యోగులకు సత్కారం

ఎల్బీనగర్, జులై 25 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సంస్థ ఆర్థికంగా బలోపేతానికి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను ఆర్టీసీ యాజమాన్యం అందజేసి సన్మానించారు. బండ్లగూడ డిపోలో జూన్ నెలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు, నగదు పురస్కారం అందజేశారు. అత్యధిక ఆదాయం తీసుకుని వచ్చిన కండక్టర్లు, ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెకానికల్ సిబ్బందికి అవార్డులతోపాటు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ టి మ.రమేష్ బాబు మాట్లాడుతూ.. అవార్డు గ్రహీతలను స్ఫూర్తిగా తీసుకొని అందరూ అత్యధిక ఆదాయం తీసుకొని వచ్చి డిపోను లాభాల్లో తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా పుణ్యక్షేత్రాలకు ప్రయాణికుల కోరిక మేరకు బస్సులను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం బండ్లగూడ డిపో 14వ వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు

# నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలి: బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్**




హన్మకొండ జిల్లా ప్రతినిధి , జూలై 25 ( విజన్ ఆంధ్ర ) దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రవేశ పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు నొక్కివేయడం రాజకీయాలు కాదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే ప్రభుత్వ ధర్మమని ప్రొఫెసర్ డా. కూరపాటి రమేష్ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే విధంగా వ్యవహరించాలని సూచించారు.

భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను మరింత పటిష్టం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించేలా ఎన్ టి ఏ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన రద్దు చేస్తూ యూపీఎస్సీ లాంటి స్వయం ప్రతిపత్తి గల కేంద్ర స్థాయి సంస్థ ను నీట్ ప్రవేశ పరీక్ష కు నిర్వహించే బాధ్యతను అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నాము. ప్రెస్ మీట్ లో డా. కొంతం కృష్ణ, ప్రో. బెనర్జీ రాష్ట్ర వైస్ చైర్మన్, దారం జనార్ధన్, ధనలక్ష్మి, దేవిక, ప్రో. అంజయ్య, కొలిపాక ప్రకాష్, నగేష్, దొమ్మటి ప్రవీణ్ కుమార్, రవితేజ, నిరంజన్ మొదలగు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సీజెపి పోరాటానికి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**- యువతతో పెట్టుకుంటే ప్రభుత్వాలకు పతనం తప్పదు**



కొత్తకోట జులై 25 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: విద్యార్థుల ఉద్యమం, యువత ఐక్యత ముందు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇందుకు నిదర్శనమని బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ పేర్కొన్నారు. గతంలో రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన ఉద్యమం ముందు కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లే, విద్యార్థుల ఉద్యమం కూడా ప్రభుత్వాన్ని స్పందించేలా చేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో యువత స్వరం ఎంతో శక్తివంతమైనదని, యువతతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమకారుడు అభిజీత్ దీప్కే చేసిన త్యాగాన్ని కొనియాడారు. విదేశాల్లో తన విద్య, కెరీర్‌ను పక్కనబెట్టి భారత రాజ్యాంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అలాగే ప్రముఖ శాస్త్రవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అందించిన మద్దతు ఉద్యమానికి మరింత బలం చేకూర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కరాటే నభి, ముంత మంజుల, రామకృష్ణ యాదవ్, నాయకులు జంగీర్, కురుమూర్తి యాదవ్, సంధ్య శ్రీను, ట్రాక్టర్ తిరుపతయ్య, రామచంద్రయ్య, నసీర్, షకీల్, విజయ్ ముదిరాజ్, నాగరాజు యాదవ్, నరేష్ గౌడ్, ఎల్ఐసీ తిరుపతయ్య, ఉమర్, రాము, జనార్దన్ గౌడ్, శేఖర్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే చిన్నారుల్లో సంపూర్ణ మేధో వికాసం - జిల్లా కలెక్టర్



తెలకపల్లి, జులై 25 (విజన్ ఆంధ్ర) చిన్నారుల శారీరక మానసిక మేధో వికాసానికి పౌష్టిక ఆహారం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విద్య సంక్షేమ సంస్థల్లో అందుతున్న సేవలు, చిన్నారులకు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు పోషక ఆహారం బోధన ప్రమాణాలు ఉపాధ్యాయుల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత ఉపాధ్యాయులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలు రోజువారి నిర్వహణ చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహార మెనూ పరిశీలించారు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడారు,తనిఖీలో ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు కలెక్టర్ వెంట,సర్పంచి శేఖర్,తాసిల్దార్ విజయ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, ఉప సర్పంచి వారణాసి శ్రీను,ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్లు అక్బరీ, చంద్రకళ,రాధా,తదితరులు ఉన్నారు.

# కల్వకుర్తి నిర్మల విద్యాలయం విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) జూలై 25 శనివారం : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కేంద్రంలో ఉన్న నిర్మల విద్యాలం హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. మిషనరీ స్కూల్ అయినటువంటి నిర్మల విద్యాలయంలో చదువు బాగుంటుందని నమ్మి విద్యార్థుల తల్లి దండండ్రులు తమ పిల్లలను చేర్పించి, దూర ప్రాంత విద్యార్థులను హాస్టల్ లో ఉంచి చదివిస్తున్నారు. కాని ఇక్కడ మరోలా ఉందని.. భోజనం సరిగా లేదని, పురుగులు పడిన పప్పు, సాంబారు, తింటున్నామని, తెలుగు పండుగలకు కావాలనే మమ్మల్ని బయటికి పంపడం లేదని, ప్రతిరోజు బొట్టు తూడిపించి చర్చిలో ప్రేయర్ చేపిస్తున్నారని వాపోతున్నారు. ఈరోజు విద్యార్థి సంఘం నాయకులతో తమ గోడు వినించి, వారితో కలిసి పోలీస్ స్టేషన్లో మా సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదు చేయడం జరిగిందని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను నిర్మల విద్యాలయం విద్యార్థులు మీడియాకు తెలియజేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



తెలకపల్లి, జులై 25 (విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరూ ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు శనివారం తెలకపల్లి లో ఏకలవ్య జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు కార్యక్రమంలో, సర్పంచి శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, ఉప సర్పంచ్ వారణాసి శ్రీను,ఎరుకల సంఘం నాయకులు బాలస్వామి, రజిని కుమార్,రాములు, తిరుపతయ్య,సర్పంచి చక్రవర్తి గౌడ్, ఉపసర్పంచి బాల గౌడ్,నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, కొమ్ము ఆనంద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య,నిసార్ , లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు

## తొలి ఏకాదశినాడు గంగాపూర్ చెన్నకేశవుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**- ప్రజల క్షేమం కోసం స్వామివారిని ప్రార్థించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, జూలై 25, (విజన్ ఆంధ్ర): తొలి ఏకాదశి సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం గంగాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న అనిరుధ్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరాను. రైతులు, కార్మికులు, విద్యార్థులు అందరికీ మంచి జరగాలని ప్రార్థించా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నిర్లక్ష్యపు విధులకు బీసీ గురుకుల విద్యార్థికి తప్పిన పెను ప్రమాదం!!

**- సీలింగ్ ఫ్యాన్ మొఖంపై పడి విద్యార్థికి తీవ్ర గాయం**

**- రక్తస్రావంతో గాయపడిన విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స జరిపించి చేతులు దులుపుకున్న యాజమాన్యం**

**- పలుమార్లు బీసీ గురుకుల సమస్యలు చెప్పిన పట్టించుకోని కొల్లాపూర్ బీసీ గురుకుల ప్రిన్సిపల్ ,యాజమాన్యం**

**- తక్షణమే నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కొల్లాపూర్ బీసీ గురుకులను విజిట్ చెయ్యాలి అంటున్న తల్లిదండ్రులు**










కొల్లాపూర్ జూలై 25 : (విజన్ ఆంధ్ర) : ప్రవేట్ పాఠశాలలో చదివించే స్తోమత లేక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు తమ విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించి చదివిస్తుంటే , విద్యార్థుల పట్ల నిగా పెట్టాల్సిన గురుకుల పాఠశాల యాజమాన్యం నామమాత్రం విధి నిర్వహణలో కాలం గడుపుతూ వేల రూపాయల జీతాలను పొందుతున్నారు అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థుల మరణాలు ఫుడ్ పాయిజన్ కేసులు, విద్యార్థులపై లైంగిక వేధింపులు ఇలా మనం పత్రిక సోషల్ మీడియా సామాజిక మాధ్యమాల్లో తరచు చూస్తూనే ఉన్నాం, అలాంటి సంఘటన బీసీ గురుకుల విద్యార్థికి ముఖంపై సీలింగ్ ఫ్యాన్ పడి తీవ్ర గాయమైన ఘటన కొల్లాపూర్ బీసీ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వార్త పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన బిసి బాలుర గురుకుల పాఠశాలలో భాగంగా ఆ పాఠశాలను కొల్లాపూర్ లో ఒక అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. శనివారం 10వ తరగతి విద్యార్థి హెచ్, దినేష్ ముఖంపై పాడైపోయి తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ పడింది. గాయానికి గురైన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా పాఠశాల యాజమాన్యం దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లి నామమాత్రపు ప్రథమ చికిత్సను జరిపించి తిరిగి గురుకుల పాఠశాలలో వదిలిపెట్టి చేతులు దులుపుకున్నారు. ఆ గాయం ముఖంపై కావడంతో విద్యార్థికి తీవ్ర తలనొప్పితో బాధపడుతూ విషయాన్ని ఇంకా చేసేదేం లేక తన తల్లిదండ్రులకు చరవాణి ద్వారా చేరవేశాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటా హుటిన కొల్లాపూర్ లో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాల వద్దకు వెళ్లి , విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లి డాక్టర్ తో సంప్రదించగా గాయం జరిగిన ప్రదేశంలో మూడు నాలుగు కుట్లు పడవచ్చని డాక్టర్ నిర్ధారించాడు. ఈ విషయం వెలుగులోకి రావడంతో, పాఠశాల యాజమాన్యం న్యూస్ ఛానల్, పత్రికలలో న్యూస్ రాకుండా ప్రజాప్రతినిధులతో పత్రిక విలేకరులకు ఫోన్లు చేయించి కప్పిపుచ్చారు.

విద్యార్థుల ప్రాణాలు పోతే తప్ప బిసి గురుకుల సమస్యలను పరిష్కరించరా?

సమస్యలు ఉన్నాయని పలుమార్లు బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కు, యాజమాన్యానికి విద్యార్థులు పలుమార్లు చెప్పిన, రేపు చేస్తాం మాపూ చేస్తాం అంటూ కాలయాపన చేస్తూ రోజులను గడుపుతూ సమస్యలను గాలికి వదిలేసారని , తీరా విద్యార్థి ముఖంపై సీలింగ్ ఫ్యాన్ పడడంతో సమస్యను పరిష్కరించడానికి ఆలోచిస్తున్నారే తప్ప? ముందస్తు ఎందుకు ఈ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ప్రశ్నించారు. తక్షణమే నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి కొల్లాపూర్ లో ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాలలో తనిఖీలు జరపాలని తల్లిదండ్రులు కోరారు.

ఈ విషయంపై బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వివరణ కోరగా

సీలింగ్ ఫ్యాన్ సమస్య ఉందని అటువైపు ఎవరు వెళ్లొద్దని విద్యార్థులకు చెప్పామని, ఎలక్ట్రిషన్ కోసం ఎదురుచూశామని ఆయన అనారోగ్యం కారణంగా రాలేకపోయాడని అంతలోనే ఆ ఫ్యాన్ విద్యార్థిపై పడడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని ఆమె అన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ సమన్వయకర్తగా డా. వర్కాల శ్రీనివాసులు



బిజినపల్లి రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) జూలై 25 శనివారం : నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల కు నూతనంగా మంజూరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కు సమన్వయకర్తగా డా. వర్కాల శ్రీనివాసులు కు బాధ్యతలు అప్పగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ సమన్వయకర్త డా. వర్కాల శ్రీనివాసులు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్న దూరవిద్యా విధానం ఉద్యోగులు, గృహిణులు, వ్యాపారులు, మధ్యలో చదువు నిలిపివేసిన వివిధ కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేకపోయిన అలాగే ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. 202627 విద్యా సంవత్సరానికి బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓపెన్ యూనివర్సిటీ విద్యా విధానం ద్వారా ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని, స్వయం అధ్యయనంతో పాటు అకడమిక్ కౌన్సెలింగ్, స్టడీ మెటీరియల్, పరీక్షల నిర్వహణ వంటి అన్ని సౌకర్యాలు యూనివర్సిటీ ద్వారా అందుబాటులో ఉంటాయని వివరించారు. అభ్యర్థులు ప్రవేశాలకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానం, కోర్సుల ఎంపిక, ఫీజుల వివరాలు, ప్రవేశాల గడువు తదితర అంశాలపై పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడానికి స్టడీ సెంటర్‌ను నేరుగా సంప్రదించాలని డా. వర్కాల శ్రీనివాసులు కోరారు. ఉన్నత విద్యకు వయోపరిమితి అడ్డంకి కాదని, చదువుపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యా లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు మరియు చదువును మధ్యలో నిలిపివేసిన యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాగితాలకే పరిమితమైన క్యాటిల్ షెడ్ పథకం... అప్పుల ఊబిలో రైతాంగం...

మేళ్లచెరువు.జులై 25( విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పథకాలు అర్హులకు అండగా నిలవాల్సింది పోయి వారిని అప్పుల పాలు చేస్తున్న ఉదంతం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో వెలుగు చూసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటిల్ షెడ్ (పశువుల కొట్టం) పథకం క్షేత్రస్థాయిలో అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా మారింది. నెల రోజుల్లో బిల్లులు వస్తాయన్న అధికారుల మాటలు నమ్మి షెడ్లు నిర్మించుకున్న అన్నదాతలు. ఇప్పుడు ఎనిమిది నెలలుగా కార్యాలయాలకు తిరగలేక అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**నమ్మించి నట్టేట ముంచిన అధికారులు..**

రేవూరు గ్రామంలో పశువుల కొట్టాల నిర్మాణం కోసం దాదాపు 100 మందికి పైగా రైతులు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన సంబంధిత అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా చేశారు. షెడ్ల నిర్మాణానికి స్థలాలను పరిశీలించి స్వయంగా ముగ్గులుకూడా పోశారు. పనులు ప్రారంభించండి నెలరోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో బిల్లులు పడతాయని రైతులకు హామీ ఇచ్చారు. అధికారుల అధికార ప్రక్రియను చూసి నమ్మిన రైతులు పనులను ప్రారంభించారు.

**సొంత సొమ్ము.. అప్పులతో నిర్మాణాలు..**

అధికారులు ఇచ్చిన భరోసాతో రైతులు వెనకాడకుండా పనులను పూర్తి చేశారు. కొంతమంది రైతులు తమ వద్ద ఉన్న ధనాన్ని ఖర్చు చేయగా,మరి కొంతమంది రైతులు తమ వద్ద డబ్బులేక పోయిన వడ్డీలకు బయట డబ్బులను తెచ్చుకొని వారు షెడ్ లను నిర్మించుకున్నారు. మరికొందరు బంగారం తాకట్టు పెట్టి చే బదులుగా తెచ్చి నిర్మాణాలను పూర్తి చేశారు. తీరా నిర్మాణాలు పూర్తి అయ్యి 7, 8 నెలలు అయినా రూపాయి కూడా బిల్లులు విడుదల కాకపోవడంతో రైతులు లబో దిపో మంటున్నారు.

**సాకులు చెబుతూ.. కాలయాపన..**

బిల్లులు ఎందుకు పడటం లేదు అని అధికారుల వద్దకు వెళ్లి దరఖాస్తుదారుడు నిలదీస్తుంటే సమాధానం చెప్పాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. సాంకేతిక కారణాలను సాకుగా చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప కచ్చితంగా బిల్లులు ఎప్పుడు వస్తాయని విషయంపై స్పష్టత ఇవ్వడం లేదు. దరఖాస్తు చేసుకొని యాడాదికావస్తున్న పథకం ఫలాలు అందకపోవడం పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలు దరఖాస్తులు పైకి పంపారా?**

**అనుమానాల్లో రైతులు...**

అధికారుల ప్రవర్తనను చూస్తుంటే రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాము కార్యాలయాల్లో సమర్పించిన దరఖాస్తులను, క్షేత్రస్థాయి నివేదికలను సంబంధిత అధికారులు ఉన్నత అధికారులకు పంపించారా? లేదా ఇక్కడే తొక్కి పట్టారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.సామాన్యులకు సకాలంలో పథకాలు అందించడంలో ఇంత నిరుత్సాహం,నిర్లక్ష్యం ప్రదర్శించడం వెనక లోపం ఎక్కడుందో తేలాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు..

**మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి...**

నిధుల నిలిపివేత సమస్య కేవలం రేవూరు గ్రామానికే పరిమితం కాలేదు మేళ్లచెరువు మండల వ్యాప్తంగా ఉన్న దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలో ఎక్కడా కూడా ఈ పథకం కింద రైతులకు ఆశించిన స్థాయిలో బిల్లులు అందలేదని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. పశువులను సంరక్షించుకోవాలనే ఆశతో పథకానికి దరఖాస్తు చేసుకుంటే అదికాస్తా తమ మెడకు అప్పుల ఉరితాడుగా మారిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి విచారణ జరిపి తమ క్యాటిల్ షెడ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండల రైతాంగం కోరుకుంటుంది.

# ప్రతిష్టాత్మకంగా 'మహాకవి దాశరథి' పురస్కారం 'గుడిపాటికి' ప్రధానం



హైదరాబాద్ జూలై 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతిరూపం, పీడిత ప్రజల పక్షాన నిలిచిన పోరాట యోధుడు, తన రచనలతో ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాడు 'మహాకవి దాశరథి కృష్ణమాచార్య'. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించాడు , తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని నింపాడు దాశరథి. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య విశ్వమానవుడు అని అతిథులు అభిప్రాయపడ్డారు. ఆయన 101 వ జయంతిని పురస్కరించుకొని మహనీయుడు దాశరథి 2026 సంవత్సరపు పురస్కారాన్ని అందజేయడానికి ప్రముఖ రచయిత, విమర్శకుడు, జర్నలిస్టు గుడిపాటి వెంకటేశ్వర్లు ని ఎంపిక చేసి పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. గుడిపాటి ఎంత సౌమ్యంగా వుంటారో ఆయన రాతలు అంతగా సూటిగా లోతైన విశ్లేషణలతో ఉంటాయి. ఎక్కడా రాజీపడని రచనలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అనేక పుస్తకాలు ప్రచురించిన గుడిపాటికి ఈ పురస్కారం దక్కడం ఎంతో వాహమని అతిధులు కొనిఆడారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నరసింహారెడ్డి నేతృత్వంలో మహాకవి దాశరథి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు చేసి వారి జయంతిని అధికారికంగా నిర్వహించి, ఈ ఏడాది సీనియర్ పాత్రికేయులు, రచయిత, విమర్శకులు గుడిపాటికి బుధవారం నాడు దాశరథి 101 వ జయంతి సంధర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలలో వారికి ఘన నివాళులు అర్పిచారు. ప్రతిష్టాత్మకంగా ఇచ్చే మహాకవి దాశరథి పురస్కారం అవార్డు ఎంపిక ప్రత్యేక కమిటీలో రచయిత డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షులుగా ఉన్నారు. ఈ కమిటీలో రచయిత డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి జయరాజు, కవి డా. యాకూబ్, కవయిత్రి నెల్లుట్ల రమాదేవి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి సభ్యులుగా వున్నారు. ఈ దాశరథి పురస్కార కార్యక్రమానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, ఐఏఎస్, అధ్యక్షురాలు తెలంగాణ సాంస్కృతిక సారథి డా. జి. వి వెన్నెల ముఖ్యఅతిథులుగా హాజరై గుడిపాటికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సంచాలకుడు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా. ఏనుగు నరసింహారెడ్డి అధ్యక్షతలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మంగి వేణుగోపాల్, దాశరథి కుమారుడు దాశరథి లక్ష్మణ్, కూతుర్తె ఇందిరా ప్రత్యేక అతిథులుగా హాజరై గుడిపాటికి ప్రతిష్టాత్మక దాశరథి పురస్కారం అందజేశారు. ఈ పురస్కార ప్రదానం కింద జ్ఞాపిక, ప్రశంశా పత్రం, లక్షా వెయ్యి నూట పదహార్లు నగదుతో సత్కరిస్తారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కవులు సాహిత్య వేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ ఉప సంచాలకుడు పి. నర్సింలు వందన సమర్పణ చేయగా, వ్యాఖ్యాతగా శ్రీనివాస్ రాజు వ్యవహరించారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు సహకారంతో అభివృద్ధి

**- గ్రీన్ ల్యాండ్ ఎంక్లేవ్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



అల్వాల్, జూలై 25,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు సహకారంతో అభివృద్ధి పనులు చేపడు తున్నానని మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం ఆయన, గ్రీన్ ల్యాండ్ ఎంక్లేవ్ లో 45 లక్షల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులను, కాలనీ వాసులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమస్యల ప్రాధాన్యతను బట్టి, నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నానని చెప్పారు. అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నానని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. దీనికి ఆయన స్పందిస్తూ, తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమార్, నేపాల్ రెడ్డి, సంతోష్, అంజయ్య, సంప్రీత్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అబ్దుల్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, సర్వేష్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్, దిలీప్, సురేందర్ రెడ్డి ,సందీప్ రెడ్డి,దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను సంరక్షించాలి..

**- జలసిరి కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన**

**- జిల్లా ఆదనపు కలెక్టర్ నర్సింగరావు**



గద్వాల జూలై 25 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ఆధారపు కలెక్టర్ నరసింహారావు శనివారం మహిళా సంఘాల ప్రతినిధులకు జలసిరి కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులతో పంట కుంటలను తవ్వించి, ఆగస్టు 15లోగా నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. ఈ నీటితో రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. కమ్యూనిటీ, వ్యక్తిగత ఇంకుడు గుంతలను నిర్మించడం వలన కూడా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీటి కరువు పరిస్థితులు తలెత్తకుండా జలసిరి కార్యక్రమంతో ముందుకెళ్లవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, ఏపీడి శ్రీనివాస్, గద్వాల ఎంపీడీవో శైలజ, ఏపీఎంలు, సిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో యువకుడి దారుణ హత్య మృతుడు మాడ అనిల్ బీఆర్ నగర్ నివాసి



వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై25(విజన్ ఆంధ్ర); వరంగల్ లో దారుణం జరగింది. మాడ అనిల్ (22 )అనే యువకుడు దారున హత్యకు గురయ్యాడు.. వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉర్సు గుట్ట సమీపంలోని బీఆర్ నగర్ కు చెందిన మాడ అనిల్ ను శనివారం అదే ప్రాంతానికి చెందిన మహేశ్ అనే యువకుడు గొంతుకోసి హత్య చేశాడు. స్థానికులు కథనం ప్రకారం గతంలో ఈ ఇద్దరి మద్య పాత కక్షలు ఉన్నట్టుగా తెలుస్తోంది. రెండేళ్ళ క్రితం మహేశ్ మీద హత్యా యత్నం జరిగింది. ఈ దాడిలో మృతుడు అనిల్ ఉన్నాడని మహేశ్ కక్ష పెంచుకున్నాడు.. ఇలాంటి ముప్పు ఉంటుందని భావించి అనిల్ అప్పటి నుంచి హైదరాబాద్లో ఉంటున్నాడు. బోనాల పండుగ కోసం అనిల్ బీఆర్ నగర్ కు రావడంతో ఎప్పటి నుంచో ఇలాంటి అవకాశం ఎదురుచూస్తున్న మహేశ్ ఆకస్మికంగా దాడి చేశాడని అంటున్నారు.. గొంతు కోయడంతో అక్కడికక్కడే అనిల్ మృతి చెందినట్లుగా తెలుస్తోంది.. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. హత్యకు పాత కక్షలే కారణమా ఇతర రాజకీయ కారణాలున్నాయా అన్న కోణంలో విచారణ చేపట్టారు. హత్యకు కారకులైన వారికోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. కాగా అనిల్ హత్యకు గురయిన సమాచారం అందుకున్న బంధువులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని బోరున విలపించారు.

# ఆయుధ నైపుణ్యంతోనే ప్రజల భద్రతకు భరోసా

- ఘనంగా ముగిసిన వనపర్తి జిల్లా పోలీసు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్
- స్వయంగా ఆయుధాన్ని చేతబట్టి ఫైరింగ్ చేసిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
- ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 25 (విజన్ ఆంధ్ర) : ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసు సిబ్బందికి ఆయుధాల వినియోగంపై సంపూర్ణ అవగాహన, నైపుణ్యం అత్యంత అవసరమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, వృత్తిపరమైన నైపుణ్యాలతో సేవలందించినప్పుడే పోలీసుశాఖ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లిలోని 10వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో వనపర్తి జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన రెండు రోజుల వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని, అదనపు ఎస్పీ మరియు ఇతర సిబ్బందితో కలిసి ఆయుధాలతో ఫైరింగ్ చేసి తమ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు.

ప్రతిభ చూపిన సిబ్బందికి అభినందనలు

శిక్షణలో భాగంగా విధుల్లో ఉపయోగించే ఆయుధాలతో ప్రతి అధికారి, సిబ్బందికి 10 రౌండ్ల ఫైరింగ్ చేసే అవకాశం కల్పించారు. ఫైరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులోనూ ఇదే తరహా నిబద్ధతను కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఆయుధాల పనితీరుపై పూర్తి అవగాహన ఉండాలని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో శారీరక దృఢత్వం ప్రధానమైనదని, రోజువారీ జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని కోరారు. చెడు సావాసాలు, వ్యసనాలకు దూరంగా ఉంటూ, పోలీసుశాఖ గౌరవానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబ, లేదా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకుంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వినోద్లతో పాటు జిల్లాలోని వివిధ స్టేషన్ల పోలీసు అధికారులు, ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి


- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 25 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ....ఒక్కో మెడికల్ విద్యార్థి విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం డెబ్బై లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ నియామకాల వల్ల ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం జరిగిందని, ఇంత చేసినా ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వైద్య అధికారులు అంకితభావంతో పని చేయాలని సభాపతి తెలిపారు. విభాగాల అధిపతులు హైదరాబాద్ నుండి రోజు వచ్చి పోవడం కాకుండా స్థానికంగా ఉంటే ఎక్కువ సమయం వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. మెడికల్ కాలేజ్ అందుబాటులో ఉందని, కాలేజీ అధ్యాపకులతో పాటుగా హాస్పిటల్ హెచ్ఓడి లు కూడా తమ అనుభవాలను విద్యార్థులకు నేర్పాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వలన నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేయలేక పోతున్నామని అయినప్పటికీ ఉన్నంతలో అవసరమైన మేరకు నిధులను మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధికంగా ప్రాముఖ్యత ఇస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అధికంగా వచ్చేది పేదలు మాత్రమేనని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. వికారాబాద్ చుట్టూ గ్రామాలు ఎక్కువ, ఇక్కడ వైద్యం అందకపోతే హైదరాబాద్ పోవాల్సిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు. పెద్దపెద్ద జబ్బులకు పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తే ఖర్చులు తట్టుకోలేక ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వం పేదల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల టెస్టులు, చికిత్సలు, ఆపరేషన్లు చేయడానికి అవసరమైన పరికరాలు, వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని సభాపతి అన్నారు. ప్రభుత్వం వందలు, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి బిల్డింగ్ లు, పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఇతర వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా డాక్టర్లు, సిబ్బంది నాణ్యమైన వైద్యం చేసి రోగులకు నయం జరిగితేనే సర్కారు వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. మౌళిక వసతులు కల్పించడం మా బాధ్యత అయితే మంచి చికిత్స అందించడం వైద్యుల బాధ్యత అని ఆయన అన్నారు. వికారాబాద్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న వంద బెడ్ల వికారాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను 30 కోట్ల రూపాయలతో 330 బెడ్లుగా అభివృద్ధి చేయడం జరిగిందని, 50 బెడ్ల క్రిటికల్ కేర్ యూనిట్ కూడా త్వరలోనే అందుబాటులోకి రాబోతుందని ఆయన తెలిపారు. వైద్య విద్యార్థులు అందుబాటులో ఉంటారు కాబట్టి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ఆయన అన్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పోకుండా మన ఆసుపత్రిలోనే వైద్య సేవలు అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా యాక్సిడెంట్లు అయినప్పుడు మొదటి గంట చాలా ముఖ్యమని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తే బతికించే అవకాశం ఉంటుందని కాబట్టి డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇందుకు 24 గంటలు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సూచించారు. అంబులెన్స్ ఎప్పుడు కూడా వర్కింగ్ కండీషన్ లో ఉంచాలని, సమాచారం రాగానే నిమిషంలో బయల్దేరే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. హాస్పిటల్ కు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని, రోగులు హాస్పిటల్ కు బాధతో రావాలి, తిరిగి వెళ్ళేటప్పుడు నవ్వుతూ వెళ్ళే విదంగా అందరూ సేవలను అందించాలని ఆయన కాంక్షించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి ఫలితాలు సాధించే దిశగా వైద్యాధికారులు అంకితభావంతో పని చేయాలని ఎంపీ సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తూ గౌరవాన్ని సంపాదించుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అంబులెన్స్ అందుబాటులో ఉండడంతో పాటు పరికరాలను కూడా సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా కొడంగల్, వికారాబాద్ లలో జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి కాబట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రిలో ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా సిబ్బంది కొరత ఉంటే కారుణ్య నియామకాల ద్వారా ఖాళీగా ఉన్న పోస్టులను నియమించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ... సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మాతా శిశు సంరక్షణ సేవలు అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలు చేపడుతూ, నవజాత శిశువుల మరణాలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.సుబోద్ కుమార్, డిసిహెచ్ఓ కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్, ఐఎంఎ జిల్లా డాక్టర్ల అసోసియేషన్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి టి.సాయి చౌదరి, వివిధ విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పరిరక్షణకు 'జలసిరి'

- యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా నీటి సంరక్షణ నిర్మాణాలు
- ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత.. ప్రతి పంటకూ పంటకుంట
- అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క ఆదేశాలు



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 25 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో 'జలసిరి' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ భూగర్భ జలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుంచి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

"ప్రతి ఇంటికి ఇంకుడు గుంత

ప్రతి పంటకు పంటకుంట

ప్రతి ఊరికి ఊటకుంట" అనే నినాదంతో నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలి. రైతులు తమ పొలాల్లో ఫామ్‌పాండ్లు, ప్రతి ఇంట్లో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపటేలా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం (వి బి జి రామ్ జి) పనుల్లో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉందన్న మంత్రి, అర్హులైన పేద కూలీలందరికీ ఉపాధి కల్పిస్తూ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా రహదారుల ఇరువైపులా నిబంధనల ప్రకారం మొక్కలు నాటాలని సూచించారు.

గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ

అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులతో మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో 'జలసిరి' కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి ప్రత్యేక ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. ఇంకుడు గుంతలు, ఫామ్‌పాండ్లు, ఊటకుంటల నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు ఉండకూడదు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డిఆర్ డిఓ ఉమాదేవి, డీపీవో రఘునాథ్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



నిజామాబాద్, జూలై 25 :(విజన్ ఆంధ్ర )నిజామాబాద్ జిల్లా పర్యటనకు హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవీదేవి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గడి ప్రవీణ్ కుమార్ లకు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. హైకోర్టు న్యాయమూర్తులు ముందుగా స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి జీవీఎన్.భరత లక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ల ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, సీ.పీ, అదనపు కలెక్టర్ తదితరులతో హైకోర్టు న్యాయమూర్తులు అతిథి గృహంలో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

# ఆధ్యాత్మిక పవిత్రత.. ఆరోగ్య సూత్రాల మేళవింపు: 'తొలి ఏకాదశి'

రచన: ఓదల చంద్రమౌళి, సైన్స్ టీచర్



ములుగు జూలై 24, విజన్ ఆంధ్ర ప్రతినిధి : భారతీయ సాంప్రదాయాలు, పండుగల వెనుక కేవలం ఆధ్యాత్మిక భావనలే కాదు, అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం కూడా దాగి ఉంది. దానికి ప్రత్యక్ష నిదర్శనమే ఆషాఢ శుక్ల పక్షంలో వచ్చే లి'తొలి ఏకాదశి'లి – శయన ఏకాదశి / దేవశయనీ ఏకాదశి. చాతుర్మాస్య వ్రత ప్రారంభానికి సూచికగా నిలిచే ఈ పర్వదినం, ఆధ్యాత్మిక సాధనకు ఆరంభం కావడమే కాకుండా శరీర ఆరోగ్యానికి అవసరమైన క్రమశిక్షణను నేర్పే మహత్తరమైన రోజు.

పురాణ ప్రాశస్త్యం

పురాణాల ప్రకారం, తొలి ఏకాదశి నాడే లిశ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో యోగనిద్రలోకిలి వెళ్తారు. నాలుగు నెలల పాటు యోగనిద్రలో ఉండి, కార్తీక శుక్ల ఏకాదశి – ప్రబోధిని ఏకాదశి నాడు మేల్కొంటారు. పద్మ, భవిష్య, స్కంద పురాణాల్లో ఈ ఏకాదశి మహిమ విశేషంగా వివరించబడింది. ఆషాఢ శుక్ల ఏకాదశి నుంచి ప్రారంభమయ్యే లిచాతుర్మాస్యంలిలో భక్తులు ఉపవాసం, ధ్యానం, జపం, దానధర్మాలు ఆచరిస్తే అనంతమైన పుణ్యఫలాలు లభిస్తాయని విష్ణుమూర్తి వరమిచ్చినట్లు కథనం.

శ్రీమహావిష్ణు ఆరాధన

ఈ రోజున భక్తులు:

– ఉదయాన్నే పవిత్ర స్నానం చేసి తులసీ దళాలతో విష్ణు అర్చన చేస్తారు

– "ఓం నమో నారాయణాయ" మంత్ర జపం, విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారు

– రాత్రంతా జాగరణ చేస్తూ భగవన్నామాన్ని స్మరిస్తారు

– పేదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తారు

సైన్స్ టీచర్ కోణంలో: ఉపవాసం వెనుక ఆరోగ్య విజ్ఞానం

మన పూర్వీకులు ఉపవాసాన్ని కేవలం మతాచారంగా కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిగా రూపొందించారు.

1. జీర్ణవ్యవస్థకు విశ్రాంతి: నిరంతరం పనిచేసే జీర్ణవ్యవస్థకు పూర్తి రెస్ట్ లభిస్తుంది.

2. కణాల శుద్ధీకరణ – : ఆహారం తీసుకోకుండా ఉన్నప్పుడు శరీరంలోని పాత, దెబ్బతిన్న కణాలు తొలగి కొత్త కణాల నిర్మాణం జరుగుతుంది.

3. వర్షాకాల రక్షణ: ఆషాఢంతో వర్షాకాలం మొదలవుతుంది. ఈ సమయంలో జీర్ణశక్తి మందగిస్తుంది. ఉపవాసం వల్ల జీర్ణసంబంధ వ్యాధులు రావు.

4. రోగనిరోధక శక్తి పెంపు: క్రమబద్ధ ఉపవాసంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది .

5. మానసిక ప్రశాంతతలి: ధ్యానం, భగవత్ స్మరణతో మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

తొలి ఏకాదశి మనకు నేర్పే ప్రధాన పాఠం 'నియమశిక్షణ'.

"ఉపవాసం అంటే కడుపు మార్చుకోవడం మాత్రమే కాదు; చెడు ఆలోచనలకు, దు అలవాట్లకు దూరంగా ఉండటమే నిజమైన ఉపవాసం." ఆత్మనిగ్రహం, ఇంద్రియ నిగ్రహం, భక్తితో పాటు సమాజ సేవాభావాన్ని పెంచుకోవడమే ఈ పండుగ అంతరార్థం. చివరగా ఆధ్యాత్మిక పవిత్రతను, శాస్త్రీయ ఆరోగ్య సూత్రాలను మేళవించిన మన భారతీయ సంస్కృతి అద్భుతమైనది. శరీర ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతను పెంపొందించే ఈ లితొలి ఏకాదశినిలి నియమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం!


# ముస్లింల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ జూలై 25:( విజన్ ఆంధ్ర ( తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించడం జరిగింది. "ముస్లింల హక్కుల పరిరక్షణపై న్యూఢిల్లీ డిక్లరేషన్" విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముస్లింలతో పాటు ఇతర బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, ఓటరు హక్కుల రక్షణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ ( SIR) ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేసిన పలువురు నాయకులు, ఈ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కు రక్షించబడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల హక్కులు ఎలాంటి అన్యాయానికి గురికాకుండా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడి హక్కులను కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన అన్నారు. రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని పరిరక్షించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జమ్మూ & కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, మాజీ రాజ్యసభ సభ్యుడు మహమ్మద్ అదీబ్, మాజీ కేంద్ర విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌తో పాటు పలువురు ప్రముఖులు, మేధావులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు ముస్లిం సమాజ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.


# ధర్మేంద్ర రాజీనామా విద్యార్థి శక్తి విజయం



నారాయణపేట, జూలై 25 ( విజన్ ఆంధ్ర) : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి శక్తి విజయమని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్,ఎబివిపి పూర్వ నాయకుడు బండి వేణుగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల ఐక్యత, పోరాట పటిమ ముందు ఎంతటి పెద్ద వ్యక్తి అయినా తలవంచాల్సిందేనని మరోసారి రుజువైందన్నారు. "స్టూడెంట్స్ పవర్ – నేషన్ పవర్"అనే సూక్తి నేడు నిజమైందన్నారు.విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, అక్రమాలకు పాల్పడిన ధర్మేంద్ర తన పదవికి రాజీనామా చేయడమే ఇందుకు రుజువు అన్నారు. వారం రోజులుగా విద్యా ర్థులు, యువత చేసిన శాంతియుత నిరసనలు, సోషల్ మీడియా ఉద్య మం, ప్రజల మద్దతు వల్లనే ఈ నిర్ణయం సాధ్యమైం దన్నారు.ఇది ఒక్క వ్యక్తి రాజీనామా కాదు. ఇది ప్రజాస్వామ్యానికి, విద్యార్థి శక్తికి దక్కిన విజయం అన్నారు.విద్యా వ్యవస్థను కాపాడేందుకు, అవినీతికి తావు లేకుండా చేయడానికి విద్యార్థులు ఇకపై కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ప్రజల గొంతు విన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా విద్యార్థుల భవి ష్యత్తుకు భరోసా ఇచ్చే నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఊరూరా విస్తృత స్థాయిలో జలసిరి కార్యక్రమాలను చేపట్టాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



నిజామాబాద్, జూలై 25 :( విజన్ ఆంధ్ర) ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) సూచించారు. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లు, డీ.ఆర్.డీ.ఓలు, జెడ్పీ సీ.ఈ.ఓలు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో, ఎం.పీ.డీ.ఓలతో మంత్రి సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెర్ప్ సీ.ఈ.ఓ దివ్యదేవరాజన్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వీబీజీ రామ్–జీ (ఎదీ+–=ూవీ–+) పథకం కింద గ్రామాల్లో ఇంకుడుగుంతలు, ఊట కుంటలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విరివిగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని అన్నారు. గ్రామ సభలను నిర్వహిస్తూ ఈ పనుల ఆవశ్యకత గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్దంగా కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వీబీజీ రామ్–జీ పథకం కింద ఇంకుడుగుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోరు బావుల రీఛార్జ్ వంటి నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో విరివిగా జలసిరి కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. ఈ పనుల పరిశీలన కోసం మండల స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా ఏ.ఈ, పంచాయతీరాజ్ ఏ.ఈ, ఎం.పీ.డీ.ఓ, ఎం.పీ.ఓ, ఏ.పీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసి, వారి అధ్వర్యంలో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రతీచోట పండగ వాతావరణంలో జలసిరి కార్యక్రమాలు అమలు జరగాలని, ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. కూలీలకు చేతినిండా పని కల్పిస్తూ, పనిదినాల లక్ష్యాన్ని సాధించడంతో పాటు నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలని హితవు పలికారు. వీబీజీ రామ్–జీ పథకం కింద 318 రకాల పనులను చేపట్టవచ్చని, అయితే ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాల పెంపునకు దోహదపడే జలసిరి కార్యక్రమాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామ సభలలో చర్చించుకుని చేపట్టే ప్రతి పని ప్రజలకు ఉపయోగకరంగా నిలువాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విట్టలేశ్వర ఆలయాలను దర్శించుకున్న అర్బన్ ఎంఎల్ఏ



నిజామాబాద్ జులై25:( విజన్ ఆంధ్ర) : ఆషాడశుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) పురస్కరించుకుని నగరంలోని నాందేవ్ వాడ, బ్రహ్మపురి లో గల విఠలేశ్వర ఆలయాలను శనివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహావిష్ణువు రూపం విట్టలేశ్వరుడు అన్నారు. ఏకాదశి నుంచి మహావిష్ణువు యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడని పురాణాలు చెబుతున్నాయన్నారు. హిందూ సాంప్రదాయంలో తొలి ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఉపవాసం చేసి మహావిష్ణువును ఆరాధిస్తే పాపాలు తొలిగి, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలుగుతాయని విశ్వాసం అన్నారు. మహారాష్ట్ర లో విఠలేశ్వరుడు, రుక్మిణి దేవి ను అత్యధికంగా కొలుస్తారని, ఇందూరులోనూ మహారాష్ట్ర సాంప్రదాయం పాటిస్తారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# యాదాద్రి క్షేత్రంలో ఏకాదశి లక్ష పుష్పార్చన



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ విజయ్ యాదగిరిగుట్ట

## గురుకులాల్లో శానిటేషన్ టెండర్లుదరఖాస్తుకు 27వ తేదీ తుది గడువు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 ( విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్, తొర్రూరు, నరసింహులపేట, మరిపెడ, ఇనుగుర్తి మండలాల్లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల వసతి గృహాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను స్వీపింగ్, శానిటేషన్ నిర్వహణ కోసం అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు లిజిల్లా కోఆర్డినేటర్ ఉమామహేశ్వరీలి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ దరఖాస్తు ఫారాలను ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (బాలికలు) పేరిట రూ.500 డి.డి చెల్లించి దరఖాస్తును పొందవచ్చని, సీల్డ్ టెండర్లను 28వ తేదీ ఉదయం 11:00 గంటలకు తెరుస్తారని, ఆసక్తి, అర్హత గల ఏజెన్సీలు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కార్యాలయములో సంప్రదించగలరన్నారు.

## ఎడ్జెర్ల గ్రామంలోని గిరిజన రైతు బాదావత్ వీరన్న - బుజ్జి పొలంలో పెసర్లు విత్తనాలు వేసి పంట మార్పిడి విధానాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఎడ్జెర్ల గ్రామంలో రైతుల పొలములలో పెసర విత్తనాలు వేసి పంట మార్పిడి విధానం గురించి తెలిపారు స్వయంగా ఆమె గిరిజన రైతు బాధావతి వీరన్న పొలములోదవిత్తనాలు వేసి రైతులను ఆశ్చర్యపరిచారు. కలెక్టర్ స్నేహ శభాష్ మాట్లాడుతూ సూపర్ ఎల్నినో ప్రభావం వలన ఈసారి వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉన్నందున, రైతులు పంట మార్పిడి విధానం వైపు మల్లాలి అని అన్నారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేసి వారిని ఉద్దేశించి పంట మార్పిడి విధానం అందిస్తున్న సబ్సిడీ తదితర అంశాలపై మాట్లాడారు.

## జనగణన హ్యాండ్‌బుక్ కోసం పక్కాగా సమాచార సేకరణ

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశం
- టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ




వనపర్తి, జిల్లా ప్రతినిధి,జులై 25(విజన్ ఆంధ్ర) : జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డీసీహెచ్‌బీ) రూపకల్పనలో భాగంగా క్షేత్రస్థాయి నుంచి ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ డైరెక్టరీ వివరాల సేకరణపై టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సీపీఓ హరి కృష్ణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమగ్రంగా సేకరించాలన్నారు. ఈ డేటా ఆధారంగానే డీసీహెచ్‌బీ రూపుదిద్దుకుంటుందని, ఇది భవిష్యత్‌లో ప్రభుత్వ ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలకు ప్రామాణికంగా నిలుస్తుందని తెలిపారు.


ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు:

ఈ సమాచార సేకరణ ప్రక్రియ ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుందని, నిర్ణీత గడువులోగా తప్పులు లేని పక్కా సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. శిక్షణలో వివరించిన అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సందేహాలు వస్తే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు.

మొబైల్ యాప్ ద్వారా వివరాల నమోదు

గ్రామ డైరెక్టరీలో భాగంగా గ్రామాల సాధారణ వివరాలు, విద్య, వైద్యం, తాగునీరు-పారిశుద్ధ్యం, కమ్యూనికేషన్ & రవాణా, బ్యాంకింగ్, విద్యుత్, భూమి, సాగునీటి వనరులు, వ్యవసాయ ఉత్పత్తులు, మౌలిక సదుపాయాల వివరాలను సంబంధిత లైన్ శాఖల నుంచి సేకరించి, మొబైల్ యాప్ ద్వారా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ హరికృష్ణ, జనగణన విభాగం అధికారులు సుల్తాన్ అలీ, అఖిల, మాస్టర్ ట్రైనర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 25 జూలై : ఈనెల 27వ తేదీ సోమవారం నాడు ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె హైమావతి ఒకప్రకటనలో తెలిపారు. సోమవారం జనాభా లెక్కలు మరియు భూముల రీసర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఉన్నందున ఈనెల 27వ తేదీ సోమవారం నాడు ఐడిఓసి సమావేశ మందిరంలోనిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం 27వ తేదీ నాడు ఐడిఓసి కి రాకూడదని అన్నారు. ఆ తర్వాత సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమంనిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాత్రికేయుల సమస్యల పై రేపే "ఛలో పార్లమెంట్"

-జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

-ఢిల్లీకి బయలుదేరిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు, జర్నలిస్టులు






హైదరాబాద్,జూలై 25 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై రేపే తెలంగాణ జర్నలిస్టులు "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒకరోజు ధర్నా చేయడానికి ఏర్పాట్లు జరిగాయి.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు ఇప్పటికే ఢిల్లీకి బయలుదేరారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శనివారం ఢిల్లీ బయలుదేరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,తాము తొలిసారిగా "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.

**ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలు**

**జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ**

దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళు కొనసాగించిన రైల్వే రాయితీ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసింది. దీనిని పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు. ఇబ్బందులకు గురవుతున్నారు.జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి**

దేశ వ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

**నేషనల్ పెన్షన్ స్కీం ప్రవేశ పెట్టాలి**

దేశవ్యాప్తంగా రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేక పోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదు. అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**జర్నలిస్టుల రక్షణ చట్టం చేయాలి**

దేశంలోని అనేక రాష్ట్రాలలో జర్నలిస్టుల పై దాడులు, హత్యలు, అక్రమ కేసుల బనాయింపు వంటి సంఘటనలు పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలి,**

ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత లేకపోవడం వల్ల అనేక సమస్యలు, అనార్థాలు ఎదురవుతున్నాయి. వెంటనే ఈ మీడియాలకు చట్టబద్ధత కల్పించాలి.

**ఇళ్ళస్థలాల పై సుప్రీం కోర్టు తీర్పును పునః సమీక్షించాలి**

పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి తరలివెళుతున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లతో పాటు అనేకమంది నాయకులు, సభ్యులు బయలుదేరి వెళ్ళారు.

# పథకం ప్రకారం మే నాగమ్మను హత్య చేశారు

- ఇంట్లోనే సారా తాపీ గొంతు నమిలి చంపారు
- మృతదేహాన్ని సంచిలో మూటగట్టుకుని వెళ్లి పెద్ద బండ దగ్గర పడేశారు
- నాగమ్మ హత్యను చేదించిన కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి పోలీసులను అభినందించిన జిల్లా డీఎస్పి బుర్రి శ్రీనివాసులు







కొల్లాపూర్ జూలై 25 : (విజన్ ఆంధ్ర) : పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ లో ఇటీవల జరిగిన నాగమ్మ హత్యను అతి తక్కువ రోజులలో చేదించిన పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్ పోలీసులను జిల్లా డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు అభినందించారు. హత్యకు జరిగిన వివరాలను పత్రికా ముందు వెల్లడించారు, బంగారు వెండి నగలు కోసమే దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన అన మౌని నాగమ్మ, భర్త బక్కయ్య వయసు 70 సంవత్సరాలు కులం గొల్ల అను వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన కావలి శివమ్మ, ఆదేమ్ అంజలి అను ఇద్దరు మహిళలు ముందే వేసుకున్న పథకం ప్రకారం నాగమ్మకు ఇంట్లో సారా తాపించి గొంతు నమిలి చంపి వృద్ధురాలి వంటిపై ఉన్న బంగారు వెండి ఆభరణాలను దొంగలించి, మృతుదేహాన్ని సంచిలో మూట కట్టుకొని వెళ్లి గ్రామ సమీపంలోని పెద్ద బండ దగ్గర పడేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా శుక్రవారం నిందితులను గ్రామంలో అదుపులోకి తీసుకొని నిందితురాల నుంచి యొక్క బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు జిల్లా డిఎస్పి బుర్రి శ్రీనివాసులు పత్రికా ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ, చెడు అలవాట్లకు బానిసలై చెయ్యరాని నేరాలను చేస్తూ శిక్షకు అర్హులు కావద్దని, ఎలాంటి హత్యలు నేరాలు చేసిన కచ్చితంగా పట్టుబడతారని అలాంటి ఆలోచనలు మానుకొని సమాజంలో మంచి గౌరవం మెప్పుతో జీవించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ పెదకూతపల్లి ఎస్సై పోలీసులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలతోనే అధిక ఆదాయం సాధ్యం

- ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి
- ఐనవోలు మండలంలో పెసర, ఆయిల్‌పామ్, మామిడి తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హన్మకొండ బ్యూరో ఛిఫ్ జూలై 25(విజన్ ఆంధ్ర ) : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.శనివారం ఐనవోలు మండలం సింగారం, పున్నేలు గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, రైతులు సాగు చేస్తున్న పెసర, ఆయిల్‌పామ్ పంటలతో పాటు మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగారం గ్రామానికి చెందిన రైతు ఆకారపు పురుషోత్తం రెడ్డి మూడు ఎకరాల్లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి వినియోగంతో పెసర పంటను సాగు చేయడాన్ని కలెక్టర్ అభినందించారు. అనంతరం రైతులతో మాట్లాడి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులుగా ఏయే పంటలు అనుకూలంగా ఉంటాయో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పెసర, మినుములు, కందులు వంటి పంటలకు తక్కువ నీరు అవసరమవుతుందని, 6070 రోజుల్లో దిగుబడి రావడంతో పాటు మార్కెట్లో మంచి ధర కూడా లభిస్తోందని తెలిపారు. ఈ పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.అనంతరం పున్నేలు గ్రామంలో రైతు వేల్పుల రమేష్ ఆరున్నర ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను కలెక్టర్ పరిశీలించారు. పంట సాగు కాలం, దిగుబడి, ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన రైతు రాజారపు బాలరాజు కూడా ఆయిల్‌పామ్ మొక్కలు నాటినట్లు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే రైతు రవికిరణ్ రెడ్డి మూడు ఎకరాల్లో సాగు చేస్తున్న మామిడి తోటను సందర్శించి తోట నిర్వహణ, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమయ్యే పంటల కంటే పెసర, మినుములు, కందులు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, పచ్చజొన్న వంటి ఆరుతడి పంటలు రైతులకు మరింత ప్రయోజనకరమని పేర్కొన్నారు. అలాగే ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయక పంట అని, అనుకూల ప్రాంతాల్లో రైతులు ఈ పంట సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే పెసర, ఆయిల్‌పామ్ సాగు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న రైతులను అభినందిస్తూ, ఇతర రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా పెసర, మినుములు, కందుల విత్తనాలను సబ్సిడీపై అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో వ్యవసాయ శాఖ ఏడీ ఆదిరెడ్డి, ఉద్యాన శాఖ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పాలెంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం



బిజినేపల్లి రిపోర్టర్ (విజన్ ఆంధ్ర) జూలై 25 శనివారం : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి), పాలెంలోని స్టడీ సెంటర్ (సెంటర్ కోడ్: 241) ద్వారా 202627 విద్యా సంవత్సరానికి బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు తెలిపారు. రెగ్యులర్ డిగ్రీతో సమాన గుర్తింపు కలిగిన ఈ కోర్సుల్లో ఉద్యోగులు, గృహిణులు, మధ్యలో చదువు నిలిపివేసిన వారు, అలాగే ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే వారందరూ ప్రవేశం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రవేశాలకు 10వ తరగతి మెమో, ఇంటర్మీడియట్ లేదా ఐటీఐ మెమో, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆలస్యం చేయకుండా కళాశాలలోని స్టడీ సెంటర్‌ను సంప్రదించి ప్రవేశాలు పొందాలని, కోర్సులు, అర్హతలు, ప్రవేశ విధానం మరియు ఇతర వివరాల కోసం స్టడీ సెంటర్ సమన్వయకర్త డా. వర్కాల శ్రీనివాసులును కళాశాలలో నేరుగా కలిసి లేదా స్టడీ సెంటర్ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి సమాచారం పొందవచ్చని తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ బ్యూరో ఛిఫ్ జూలై 25(విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం హన్మకొండ లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

## ఇది విద్యార్థి, యువత విజయం - పిడమర్తి రవి



నీటి పరీక్ష లీక్ పై జరిగిన ఉద్యమానికి తలవంచిన కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విద్యార్థుల డిమాండ్లను పరిష్కారం చేసి ప్రధాన డిమాండ్ అయినటువంటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం. ఇది విద్యార్థుల విజయమే యువత ఇదేవిధంగా కొట్లాడి వచ్చే ఎన్నికల్లో మోడీ దింపడానికి మిగతా ప్రజాస్వామ్య వాదులను కలుపుకొని మోడీని దింపాలని. తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేయుచున్న అని అన్నారు. ఈరోజు విద్యార్థుల విజయానికి గుర్తుగా హిమాయత్ నగర్ లో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మిఠాయిల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి హాజరయ్యారు. అందరు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. రేపు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఏ కార్యక్రమంలో ఐన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సెక్రెటరీ వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి చామకూర శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రహీం,దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ,దేవరకొండ నరేష్ మీసాలను మహేష్ జోగు గణేష్ పాల్గొన్నారు

## అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ విజేత నారిమల్ల ప్రవళికకు ఘన సన్మానం



చారకొండ,జులై 25(విజన్ ఆంధ్ర)అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి ప్రతిభ చాటిన నారిమల్ల ప్రవళికను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు రూ.50 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయగా, చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ రూ.20 వేల నగదు బహుమతిని అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రవళిక సాధించిన విజయం అందరికి గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు,గ్రామస్థులు పాల్గొని ప్రవళికను అభినందించారు.

# విద్యార్థి స్వరం వినిపించినప్పుడు... ప్రజాస్వామ్యం లేచి నిలబడుతుంది

**- ప్రత్యేక కథనం: తరాల శివచరణ్ నాయుడు**




విజన్ ఆంధ్ర(25) హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల చేతుల్లో పుట్టి, ప్రజల విశ్వాసంతోనే నిలబడుతుంది, ఆ విశ్వాసానికి ప్రతిబింబం ప్రజల స్వరం, అందులోనూ విద్యార్థి స్వరం కేవలం ఒక వర్గం నిరసన కాదు, అది దేశ భవిష్యత్తు తన హక్కులు, అవకాశాలు, న్యాయం కోసం వినిపించే ప్రశ్న, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఈ సత్యాన్ని మరోసారి స్పష్టం చేశాయి, ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం గానీ, బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకోవడం గానీ ప్రజాస్వామ్యానికి ముగింపు కాదు, అది ప్రజల ఆవేదనను పాలకులు వినాల్సిందేననే సందేశం, ప్రజాస్వామ్యం తన తప్పులను సరిదిద్దుకునే శక్తిని కలిగి ఉందనే విషయానికి ఇది ఒక ఉదాహరణ, విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే ప్రతి నిర్ణయం అత్యంత బాధ్యతతో తీసుకోవాల్సిందే, ఎందుకంటే విద్యార్థి కళ్లలో కనిపించే కలలు వ్యక్తిగత విజయాలకే పరిమితం కావు, అవి దేశ అభివృద్ధికి పునాదులు, వారి ఆవేదనను నిర్లక్ష్యం చేయడం అంటే రేపటి భారత భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమే, చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఒక్కటే. ప్రశ్నలను అణచి వేయవచ్చు, కానీ ప్రశ్నించే మనసులను కాదు, స్వరాన్ని మూయించవచ్చు కానీ ఆలోచనలను కాదు, అధికారం ఆదేశాలు జారీ చేయగలదు. అయితే ప్రజల విశ్వాసాన్ని సంపాదించు కోవాల్సిందే, ఆ విశ్వాసం పారదర్శకత, జవాబుదారీ తనం, రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధతతోనే లభిస్తుంది, ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం కాదు, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పడం, విమర్శను స్వీకరించడం, తప్పులను సరిదిద్దుకోవడం, ప్రజల హక్కులను కాపాడడం కూడా ప్రజాస్వామ్యానికి అంతే ముఖ్యమైన సూత్రాలు, ఈ విలువలు సజీవంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం బల పడుతుంది, యువతను భయంతో మౌనంగా మార్చాలని ప్రయత్నించే ప్రతి అధికారం ఒక విషయాన్ని గుర్తుంచు కోవాలి, మెరుపును సంకెళ్లతో బంధించలేరు, గాలిని గోడలతో ఆపలేరు, ఆలోచనలను శిక్షలతో నిర్మూలించలేరు, ప్రజల సంకల్పాన్ని అధికారంతో కొనలేరు. ఎందుకంటే చరిత్రలో ప్రతి మార్పుకు మూలం యువత ఆలోచనే, విద్యార్థి ప్రశ్న సజీవంగా ఉన్నంతకాలం ప్రజాస్వామ్యం కూడా సజీవంగానే ఉంటుంది, యువత ప్రశ్నించడం ఆపిన రోజు ప్రజాస్వామ్యం బలహీన పడుతుంది, అందుకే విద్యార్థి స్వరాన్ని అణచివేయడం కాదు, వినడం, అర్థం చేసుకోవడం, న్యాయం చేయడం ప్రతి ప్రభుత్వ బాధ్యత, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కేవలం రాజ్యాంగంలోని అక్షరాలు కాదు, వాటిని సజీవంగా ఉంచే ప్రజల చైతన్యం. ఆ చైతన్యానికి విద్యార్థి ఉద్యమాలే చిరునామా.

## బీసీ సాధికారత సదస్సు ను విజయవంతం చేయాలి

**- తెలంగాణ రక్షణ సేన నాయకుల పిలుపు**



నారాయణపేట, జూలై 25 ( విజన్ ఆంధ్ర) : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఆగస్టు 6న టి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ బిసి సాధికారత సదస్సును విజయవంతం చేయాలని టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని టి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న బీసీ సాధికారత సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జి గవినోళ్ల శ్రీనివాస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మక్తల్ నియోజకవర్గ టి ఆర్ ఎస్ ఇంచార్జి డి.కె.సి.హెచ్. వెంకటన్న మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సోదర సోదరీమణులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ టి ఆర్ ఎస్ ప్రకటించిన పంచ జన్యం"లో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతే రాజు, ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారతతో పాటు సామాజిక న్యాయం అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని సామాజిక న్యాయ సాధన దినోత్స వంగా నిర్వహించాలని పార్టీ అధినేత్రి కవిత నిర్ణయించిన నేపథ్యంలో, నారాయణపేట జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా మహిళా నాయకురాలు సంధ్యారాణి మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలంటే కవిత అక్క నాయకత్వమే సరైన దిశ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దామ ర్గిద్ద మండల పార్టీ అధ్య క్షులు నర్సింహారెడ్డి, నాయకులు డాక్టర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మనోపాడ్, వడ్డేపల్లి మండలాల బిఎల్ఓ. లతో ప్రత్యేక సమావేశం

**- ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్**



వడ్డేపల్లి జూలై 25 (విజన్ ఆంధ్ర) : అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియను పటిష్టంగా చేయడంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఓటర్లను కాడుకోవడమే ధ్యేయంగా అలంపూర్ నియోజక వర్గంలో ప్రతి మండల కేంద్రంలో బిఎల్ఏ. లతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో మండల అధ్యక్షులు జగన్ మోహన్ నాయుడు, శాంతి నగర్ క్యాంపు కార్యాలయంలో వడ్డేపల్లి మండల అద్యక్షులు బ్రామ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరై బిఎల్ఏ. లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఓటును మ్యాపింగ్ చేయడం చనిపోయిన వారి ఓట్లను తొలగించడం రెండు చోట్ల ఓటు ఉన్నవారికి కాంగ్రెస్ అనుకూలమైన చోట ఓటు ఉంచేలా ఓటర్లు నీ ప్రోత్సహించే విధానం లాంటి విషయాలపై చర్చ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ ఇంఛార్జి సిద్ధేశ్వర ,అలంపూర్ నియోజక వర్గ ఇంచార్జి శ్రీకాంత్ ,కో ఆర్డినేటర్ షేక్షావలి ఆచారి , మానవపాడు మండల అధ్యక్షులు జగన్ మోహన్ నాయుడు , వడ్డేపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, డిసిసి సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్ ,వడ్డేపల్లి కాంగ్రెస్ నాయకులు దేవేంద్ర నాగరాజు జగన్ గౌడ్ నాగ శిరోమణి,తో పాటు ఎస్ఐఆర్. ఇంచార్జీలు, బిఎల్ఏ లు హాజరయ్యారు.

# తొలి ఏకాదశి రోజు కల్వకుర్తి మహాయాగంలో మంత్రి జూపల్లి

**- 6వ రోజు శ్రీ కృష్ణ జన్మోత్సవం, లక్ష్మీ నారాయణ యాగం..**
**- వేలాది మహిళలతో భక్తి పారవశ్యం..**
**- రోజూ అన్నదానం..**





ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 25 (విజన్ ఆంధ్ర): శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో దీూచీూ గ్రౌండ్‌లో జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగం శుక్రవారంతో 6వ రోజుకు చేరుకుంది. 19వ తేదీ నుండి ప్రారంభమైన యాగం వచ్చే నెల మూడో తేదీ వరకు కొనసాగనుంది.

తొలి ఏకాదశి పర్వదినం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది మహిళలు యాగశాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి పుణ్యం పొందారు.

మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా

శుక్రవారం యాగంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ కృష్ణ జన్మోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు,పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాసింగ్ దంపతులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి దంపతులు కూడా యాగంలో పాల్గొని వేద మంత్రాల మధ్య పూజలు చేశారు.

స్వామీజీ ఆశీర్వచనం

శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ భక్తులను ఉద్దేశించి “తొలి ఏకాదశి రోజున జరుగుతున్న ఈ మహాయాగం వల్ల రాష్ట్రంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని“ సంకల్పం చెప్పారు. ప్రముఖులకు స్వామీజీ శాలువా, ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

మంత్రి జూపల్లి మాట్లాడుతూ...

ప్రజల శాంతి, సుభిక్షం కోసం స్వామీజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాయాగానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుంది అని, రాష్ట్రానికి మంచి జరుగుతుందని అన్నారు.

6వ రోజు విశేష కార్యక్రమాలు...

శుక్రవారం తొలి ఏకాదశి కావడంతో ఉదయం 7:30 గంటలకు శ్రీ కృష్ణ జన్మోత్సవం, అఖండ హరిణామ సంకీర్తన అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణలు, భజనలతో యాగశాల మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. మధ్యాహ్నం 1:00 గంటలకు వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.కల్వకుర్తి, ఆమనగల్లు, వెల్దండ, మిడ్జిల్ మండలాల నుంచి వచ్చిన మహిళలు స్వచ్ఛందంగా వండి వడ్డించారు. సాయంత్రం 5:00 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణ యాగం ప్రత్యేకంగా నిర్వహించారు. గ్రామ శాంతి, దేశ సుభిక్షం కోసం ప్రత్యేక సంకల్పాలు చెప్పారు.

భక్తి జనసంద్రం

యాగం ప్రారంభం నుంచి ప్రతిరోజు అన్నదానం జరుగుతోంది. తొలి ఏకాదశి కావడంతో శుక్రవారం భక్తుల రద్దీ మరింత పెరిగింది. యాగశాల ప్రాంగణమంతా భక్తి గీతాలు,నామస్మరణతో మారుమోగుతోంది. ఈ యాగంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,యాగం నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు,పోల సురేందర్,కల్వ మనోహర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ జిల్లా మెంబర్ జిల్లెల్ల రాములు,పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు,భూపతి రెడ్డి,సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్,ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,సంజీవ్ యాదవ్,రమాకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, దామోదర్ గౌడ్ బీజేపీ నాయకులు దుర్గప్రసాద్, రాఘవేందర్ గౌడ్, బీజేవైఎం నరేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి వేడుకలతో కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయం కిటకిటలి

**- వేకువనే స్నపన తిరుమంజనం, రాత్రి దోలోత్సవం..**
**- వేలాది భక్తులతో భక్తి పారవశ్యం...**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 25 (విజన్ ఆంధ్ర): తొలి ఏకాదశి సందర్భంగా శనివారం పట్టణంలోని శ్రీ లక్ష్మి



పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో భక్తి శోభతో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

**ఉదయం 6 గంటలకు స్నపన తిరుమంజనం**

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం లి6:00 గంటలకులి స్వామి వారికి విశేష స్నపన తిరుమంజనం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు యధాశక్తి పాలు, పెరుగు, తేనె, పంచామృతం, కొబ్బరి బొండాలు, పసుపు, పండ్లతో అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కైంకర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిషేకానంతరం స్వామి వారిని లివిశేష అలంకరణలి తో దర్శనీయంగా అలంకరించారు. అనంతరం తోమల సేవ, అష్టదళ పాదపద్మారాధన, తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగించారు.

**సాయంత్రం డోలోత్సవం, పల్లకి సేవ**

రాత్రి 7:15 గంటలకు స్వామి వారికి లివిశేష డోలోత్సవం, ప్రాకారోత్సవం, పల్లకి సేవ ఘనంగా జరిగాయి. అలంకరించిన పల్లకిలో స్వామివారు ఆలయ ప్రాకారంలో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. మేళతాళాలతో, భజనలతో స్వామివారి ఊరేగింపు భక్తి వాతావరణాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆలయ యాజమాన్యం కల్వ మనోహర్ మాట్లాడుతూ “తొలి ఏకాదశి రోజున స్వామివారిని సేవించిన భక్తులందరికీ స్వామి కృపా కటాక్షాలు లభిస్తాయని“ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



భక్తజన సంద్రం

భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి గీతాలు, నామస్మరణతో నిండిపోయింది.

## భావ ప్రకటన స్వేచ్ఛపై నయా ఫాసిస్టు దాడులు పెరుగుతున్నాయి

**- స్ఫూర్తి గ్రూప్ సెమినార్‌లో ప్రముఖ జర్నలిస్టు మన్నె కోటేశ్వరరావు**







కాప్రా , జూలై 25(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం 'స్ఫూర్తి' గ్రూప్ ఆధ్వర్యంలో “భావ ప్రకటన స్వేచ్ఛ నయా ఫాసిస్టు ధోరణులు“ అంశంపై కమలానగర్ సీఐటీయూ కార్యాలయ ప్రాంగణంలో సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు మన్నె కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. సామాజిక ఉద్యమ నాయకుడు జయరాజు అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలో మాజీ ప్రిన్సిపాల్ పద్మావతి అతిథులను పరిచయం చేశారు. అనంతరం గురజాడ అప్పారావు రచించిన దేశభక్తి గీతాన్ని స్ఫూర్తి గ్రూప్ నాయకుడు బొమ్మగాని రుక్కయ్య ఆలపించారు. చల్లా లీలావతి, పద్మ, నవ తెలంగాణ రవి అభ్యుదయ గీతాలతో సభకు ఉత్సాహాన్ని నింపారు. అధ్యక్షుడు జయరాజు మాట్లాడుతూ స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతి నెలా స్టడీ సర్కిళు ,, సెమినార్లు నిర్వహిస్తూ సమకాలీన సామాజిక, రాజకీయ అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మన్నె కోటేశ్వరరావు జాతీయ, అంతర్జాతీయ అంశాలపై విశ్లేషణాత్మక వ్యాసాలతో విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రధాన వక్త మన్నె కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను పాలకులు క్రమంగా నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో న్యాయవ్యవస్థ ప్రభుత్వాలను ప్రశ్నించే ధోరణిలో ఉండేదని, ప్రస్తుతం రాజ్యాంగ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రజా అసంతృప్తిని అణచివేయడానికి నిర్బంధాలు, భిన్నాభిప్రాయాలను దేశద్రోహంగా చిత్రీకరించే ధోరణులు పెరుగుతున్నాయని అన్నారు. ఇవన్నీ నయా ఫాసిస్టు లక్షణాలేనని పేర్కొన్నారు. అయితే చరిత్రలో ఫాసిస్టు శక్తులు శాశ్వత విజయాన్ని సాధించలేదని, ప్రజాస్వామ్య శక్తులే చివరికి విజయం సాధిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగునాడు దినపత్రిక ఎడిటర్ గుమ్మడి హరిప్రసాద్, స్ఫూర్తి గ్రూప్ నాయకుడు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాల్గొన్న సభ్యులు అడిగిన ప్రశ్నలకు మన్నె కోటేశ్వరరావు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో సీనియర్ నాయకుడు శ్రీమన్నారాయణ చేనేత కండువాతో మన్నె కోటేశ్వరరావును సత్కరించారు. ఆయన సతీమణి శారదను చల్లా లీలావతి, పద్మావతి, రోజారాణి, శారద, జ్యోతి చేనేత కండువాలతో ఘనంగా సన్మానించారు. సమాచార హక్కు సాధన కమిటీ కన్వీనర్ గగన్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసరావు, జె. చంద్రశేఖర్, జి. శ్రీనివాసులు, ఎం. భాస్కర్‌రావు, జి. శివరామకృష్ణ, పి.బి. చారి, ప్రభాకర్, సుధాకర్, జ్యోతి, వీవీ బంగారు ఆచార్యులు, అంజనా చారి, దేవిరెడ్డి, ఐద్వా కార్యదర్శి వినోద, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ లో ని నారాయణ పాఠశాల లో ఘనంగా విద్యార్థి క్యాబినెట్ ఇన్స్టాలేషన్..!





కాప్రా /జులై 25(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : విద్యార్థులు విద్యతోపాటు తమ బాధ్యతలను తెలుసుకుని ప్రవర్తించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు కమ్యూనికేషన్, నాయకత్వ శిక్షణలో అనుభవజ్ఞుడు వెంకట రామన్ అన్నారు. శనివారం ఈసీఐఎల్ నారాయణ స్కూల్ లో నిర్వహించిన విద్యార్థి క్యాబినెట్ ఇన్స్టాలేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు తమ బాధ్యతలను తెలుసుకుని ప్రవర్తించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో పరిగెడుతున్న ఈ రోజుల్లో విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ అవసరమన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ గురించి తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు పెంపొందుతాయని వివరించారు . ఈ కార్యక్రమం నారాయణ పాఠశాల (సీబీఎస్ఈ)లో ప్రిన్సిపల్ మంజు భార్గవి, ఏజీఎం పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి క్యాబినెట్ ఇన్స్టాలేషన్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవహారాలలో సక్రమమైన విధి నిర్వహణకు పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు జరుగుతాయి. పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను విద్యార్థులకు అందివ్వడమే ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశం. అందుకే ప్రతి సంవత్సరం నారాయణ విద్యాసంస్థ ఈ మహోన్నత కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తుంది. విద్యార్థుల్లో చైతన్యం నింపడానికి ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ఎన్నుకున్న హెడ్ బాయ్ హెడ్ గర్ల్ జూనియర్ హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్ అందజేశారు విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు.

## దర్గా తలనీలాల అవినీతిపై విచారణ ఏది?

**- అవకతవకలకు పాల్పడిన వారిని కాపాడింది ఎవరు?**
**- కారకులపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడ్డది ఎవరు?**
**- తిరిగి విచారణ చేపట్టాలని స్వేరో లీడర్ గారె జయరాజ్ డిమాండ్**

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై25(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని దర్గా అన్నారంలో జరిగిన తలనీలాల అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడానికి కారణం ఏమిటి అని స్వెరోస్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ ప్రశ్నించారు? ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా గతం లో పత్రికల్లో వచ్చిన ఆరోపణలకు ఇన్ని రోజులు గడిచిన సరైన సమాధానం చెప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనక కారకులు ఎవరు అని ప్రశ్నించారు. వేలాది మంది ఎంతో భక్తి శ్రద్ధ లతో సమర్పించే తల నీలాల విషయం లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై ఎవరు నోరు మెదపకపోవడం విచారకరం అన్నారు. విచారణ మరియు చర్యలు ఏవీ లేనప్పుడు తల నీలాల అవకతవకల్లో పెద్ద తలకాయలు ఉన్నట్టు గా భావించాలా అని ఎద్దేవ చేశారు. లక్షల రూపాయల్లో అవకతవకలు జరిగినట్టు గతం లో పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి అని ఇప్పటికైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ డబ్బును రికవరి చేయాలని జయరాజ్ డిమాండ్ చేశారు.

## వైఎస్ఆర్ కడప జిల్లాలో పంటల బీమా నమోదు గడువు పొడిగింపు.

కడప,జూలై 25 విజన్ ఆంధ్ర) జిల్లాలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం(ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) కింద వేరుశెనగ, పత్తి, బత్తాయి, అరటి పంటలకు బీమా నమోదు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొడిగింపు రుణగ్రహీత (లోనీ), రుణేతర (నాన్–లోనీ) రైతులందరికీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్‌సీఐపీ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న పంటల బీమా నమోదును రైతులు తప్పనిసరిగా జూలై 31లోపు పూర్తి చేయాలని ఆయన సూచించారు. గడువు ముగిసిన తర్వాత బీమా నమోదు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.జూలై 31లోపు నమోదు పూర్తి చేసుకున్న రైతులకు ఆగస్టు 1 నుంచి పంట బీమా రక్షణ అమలులోకి వస్తుందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లిన సమయంలో బీమా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్న సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లాలోని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు ముగిసేలోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.